RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 355 పేజీలు - 08 శుక్రవారం 14 నవంబర్ 2025

## మళ్లీ పెరిగిన బంగారం ధరలు

**- 3వేలకు పైగా పెరిగిన బంగారం**

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్13:** బంగారం, వెండి ధరలకు మళ్లీ రెక్కొలొచ్చాయి. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల పసిడి ధర ఒక్కరోజే దాదాపు రూ.3 వేలకు పైగా పెరిగి రూ.1,31,500కు చేరుకుంది. 22 క్యారెట్ల పుత్తడి ధర ధర రూ.1,17,150 పలుకుతోంది. కిలో వెండి ధర ఒక్కరోజే రూ.10వేలకు పైగా పెరిగి రూ.1,71,300కు చేరింది. అంతర్జాతీయంగా మర్కెట్‌లో పసిడి ధర ఔన్సు మళ్లీ 4200 స్థాయిని దాటి 4,218 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. వెండి ఔన్సు 54.10 డాలర్ల వద్ద కొనసాగుతోంది. దీన్ని అనుసరించి దేశీయంగా బంగారం, వెండి ధరలు పెరిగాయి. అమెరికా చరిత్రలో అత్యధిక కాలం పాటు కొనసాగిన ప్రభుత్వ షట్‌డౌన్ ఎట్టకేలకు ముగిసింది. దీంతో ఆర్థిక కార్యకలాపాలు ఎప్పటిలానే యథావిధిగా కొనసాగనున్నాయి. ముఖ్యంగా ఎకనామిక్ డేటా వెలువడనుంది. దీంతో అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల కోతకు మార్గం సుగమం కానుంది. ఈ కారణంతోనే బంగారం ధర పెరుగుతోందని విశ్లేషకులు చెబుతున్నారు. దీనికితోడు డాలర్ ఇండెక్స్ బలహీన పడడం, సెంట్రల్ బ్యాంకుల నుంచి కొనుగోళ్లు ఎప్పటిలానే కొనసాగుతుండడం కూడా పసిడి డిమాండ్‌కు కారణమని పేర్కొంటున్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో ఫీజులు కడతా...

**- విద్యార్థుల టెన్త్ పరీక్ష ఫీజు చెల్లిస్తానన్న కిషన్ రెడ్డి**

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్13:** కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తన ఉదారతను చాటుకున్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధి లోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ మిగతా2లో...

### పెట్టుబడులకు గమ్యస్థానంగా

# హైదరాబాద్

● ఇక్కడ పెట్టుబడులకు భద్రతకు ప్రభుత్వం హామీ ● వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ ● ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటుకు హైదరాబాద్ అనుకూలం ● హైదరాబాద్‌లో రోడ్లకు ప్రముఖ కంపెనీల పేర్లు ● ఢిల్లీ అమెరికన్- ఇండియా సదస్సులో సింఎం రేవంత్ రెడ్డి




**తొలి అక్షరం/న్యూఢిల్లీ, నవంబర్ 13:** హైదరాబాద్ ప్రపంచవ్యాప్త పెట్టుబడిదా రులకు ఉత్తమ గమ్యస్థానమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, పరిశ్రమలకు అనువైన వాతావరణం, భద్రతకు ఎటువంటి ఢోకా లేకుండా భౌగోళికంగా కేంద్ర స్థానంలో హైదరాబాద్ ఉందన్నారు. భారతదేశంలో పెట్టుబడులకు హైదరాబాద్ ముఖ ద్వారమని సీఎం తెలిపారు. జీసీసీలకు గృమస్థానంగా ఉన్న హైదరాబాద్‌లో పెట్టుబడులకు ముందు కు రావాలని సీఎం పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. దేశంలోనే పెద్ద సంఖ్యలో యువత, వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ముఖ్యమంత్రి అన్నారు. ఢిల్లిలో గురువారం జరిగిన అమెరికా సంయుక్త రాష్ట్రాలు-భారతదేశం వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగించారు. మిగతా2లో...



## ఏనుగుల సంచారంపై ముందస్తు హెచ్చరికలు

**అటవీ అధికారులకు డిప్యూటి సిఎం సూచన**

**తొలి అక్షరం/అమరావతి, నవంబర్ 13:** ఏనుగుల సంచారంపై ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. అటవీ ప్రాంతాలను ఆనుకొని ఉన్న గ్రామాలలోకి ఏనుగులు ప్రవేశించే పరిస్థితులు ఉత్పన్నమయ్యే అవకాశాలు ఉన్నప్పుడు ముందస్తు హెచ్చరికలు చేయాలన్నారు. మరింత పెంచాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. కుప్పం మండలంలోని వెంకటేశ్వరపురం గ్రామంలో కిట్టయ్య అనే వ్యక్తి ఏనుగు దాడిలో మరణించిన ఘటనపై పవన్ కల్యాణ్ స్పందించారు. ఈ ఘటనపై పీసీసీఎఫ్, సంబంధిత మిగతా2లో...

### బీహార్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు

## రంగం సిద్ధం

**ఉదయం 8గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో ప్రారంభం**

**పలు రాష్ట్రాల్లో ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు నేడే**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,నవంబర్ 13:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎన్నికల సంఘం రంగం సిద్ధం చేసింది. శుక్రవారం ఉదయం 8.00 గంటలకు ఈ ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. తొలుత పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల లెక్కింపు జరుపుతారు. అనంతరం అంటే.. 8.30 గంటలకు ఓట్లు లెక్కింపు ప్రారంభ మవుతుంది. అందుకోసం మిగతా2లో...

## సుప్రీం ఆదేశాలను పాటించని స్పీకర్

- ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో పూర్తికాని విచారణ
- మరోమారు సుప్రీంలో కేసు వేసిన బిఆర్ఎస్
- సోమవారం విచారణ చేపడతామన్న సుప్రీం



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,నవంబర్ 13:** తెలంగాణ రాజకీయాల్లో మరోమారు ఉత్కంఠత మొదలయ్యింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ విచారణలో స్పీకర్ కోర్టు ధిక్కరణకు పాల్డ్డారని బిఆర్ఎస్ సుప్రీంలో కేసు దాఖలు చేసింది. అయితే అంతకు ముందే మిగతా2లో...

### విశాఖలో ట్రేడ్ సెంటర్‌కు

## శంకుస్థాపన




**వేలాదిమందికి ఉద్యోగావకాశాలు వస్తాయని వెల్లడి**

**తొలి అక్షరం/విశాఖపట్నం,నవంబర్ 13:** విశాఖ ఐటీ హిల్స్‌లో ఐటీ సహా పలు కంపెనీలకు మంత్రి లోకేశ్ భూమి పూజ చేశారు. సెయిల్స్ సాఫ్ట్‌వేర్, ఐస్పేస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, టెక్ తమ్మిన సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, ఫినోమ్ పీపుల్స్ లిమిటెడ్, రహేజా ఐటీ స్పేస్, రెసిడెన్షియల్ ప్రాజెక్ట్, వరల్డ్ ట్రేడ్ సెంటర్‌కు శంకుస్థాపన చేశారు. ఈ పరిశ్రమల ద్వారా రూ.వేల కోట్లు పెట్టుబడులు, వేలాది మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. మంత్రితో పాటు సెయిల్స్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సీఈవో, ఎండీ కిరణ్, ఫినోమ్ పీపుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కో ఫౌండర్ హరి బైర్రెడ్డి, ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సీఈవో రమేష్‌లు కార్యక్రమంలో పాల్గొన్నారు. రూ.21 కోట్లతో సెయిల్ సంస్థ ఏర్పాటు చేసే ఏఐ ఎక్సలెన్స్ సెంటర్ ద్వారా 430మందికి మిగతా2లో...

### జూబ్లీహిల్స్ కౌంటింగ్‌కు

## ఏర్పాట్లు పూర్తి

**కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో లెక్కింపు**

**పోస్టల్ బ్యాలెట్‌తో ఓట్ల లెక్కింపు ప్రారంభం**

**42 టేబుళ్లు ఏర్పాటు చేసినట్లు ఆర్వో కర్ణన్ వెల్లడి**




**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 13:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని ఆర్వో కర్ణన్ తెలిపారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలోని డీఆర్సీ సెంటర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. 407 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓట్లు లెక్కిస్తాం. మొత్తం 58 మంది అభ్యర్థులు ఉన్నందున ప్రత్యేక అనుమతి తీసుకుని లెక్కింపునకు 42 టేబుళ్లు ఏర్పాటు చేశారు. 10 రౌండ్లలో కౌంటింగ్ పూర్తిచేస్తామని తెలిపారు.. కౌంటింగ్‌కు మొత్తం 186 మంది సిబ్బందిని కేటాయించాం. ఫలితాలను ఎప్పటికప్పుడు ఈసీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తామన్నారు. మీడియాకు ప్రత్యేకంగా ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేసి ఫలితాలను వెల్లడిస్తాంఅని చెప్పారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద 250 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని నగర జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్ తెలిపారు. 15 ప్లాటూన్ల సిబ్బందిని రప్పిస్తున్నామన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉంటుందని.. అనుమతి ఉన్నవారు మాత్రమే లెక్కింపు కేంద్రం వద్దకు రావాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం వాటిల్లితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపోతే ఓట్ల లెక్కింపు సందర్భంగా సాయంత్రం 6 వరకు మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి.

### ఆర్టీసీ ఆదాయ మార్గంలో

## పయనించేలా చేయండి

- కొత్త కాలనీలకు బస్ సౌకర్యాలు కల్పించాలి
- అధికారులతో సమీక్షలో మంత్రి పొన్నం ఆదేశం



**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్13:** ఆర్టీసీ రెవెన్యూ పెంచేందుకు మార్గాలు అన్వేషించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త కాలనీలకు బస్సు రూట్‌లు పెంచేలా అధ్యయనం చేయాలన్నారు. కారుణ్య నియామకాల కింద ఎంపికైన కండక్టర్ల ప్రొవిజన్ పీరియడ్ రెండేళ్లకు తగ్గించాలని చెప్పారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ డిపోలు లాభాల్లోకి వచ్చేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆరంఘర్‌లో బస్సు టెర్మినల్ కోసం పోలీసు శాఖ భూములపై చర్చించాలన్నారు. హైదరాబాద్‌లో కొత్త డిపోలకు స్థల పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. బస్సు ప్రమాదాలను తగ్గించడానికి డ్రైవర్ మానిటరింగ్ సిస్టం అమలు చేస్తామని వివరించారు. త్వరలో ఆర్టీసీ డ్రైవర్లు మిగతా2లో...

## అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం

**సోయాబీన్, మొక్కజొన్న, పత్తి కొనుగోళ్లలో సడలింపులు ఇవ్వాలి**

**కేంద్రానికి మరోమారు లేఖ రాసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 13:** సోయాబీన్, మొక్కజొన్న, పత్తి కొనుగోళ్లలో సమస్యలపై కేంద్రానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరోసారి లేఖ రాశారు. 'మొంథా' తుఫాను, అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం జరిగిందని, రైతులకు ప్రత్యేక సడలింపులు ఇవ్వాలని కేంద్రానికి ఆయన మిగతా2లో...



2లో

## ఎర్రకోట ఘటన వెనక నిప్పులాంటి నిజాలు

- 32 కార్లతో వరుస పేలుళ్ల కోసం రెడీ అయిన ముష్కరులు
- డిసెంబర్ 6న దాడులకు పాల్పడాలన్న భారీ స్కెచ్
- దర్యాప్తులో వెల్లడవుతున్న కుట్ర కోణాలు

# పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో గత 35 ఏళ్లుగా కాంగ్రెస్‌తో పాటు అనేక పార్టీలు ప్రభుత్వాలకు సారథ్యం వహించినా పెట్టుబడులకు, పెట్టుబడిదారులకు అందరూ మద్దతుగా నిలిచారని ముఖ్యమంత్రి వివరించారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.గత 23 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ భారత దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే లండన్, టోక్యో, దుబాయి, సియోల్ రివర్‌ఫ్రంట్‌ల మాదిరే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని సీఎం అన్నారు. డ్రై పోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, ట్రిపుల్ ఆర్ మధ్య మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ వంటి కీలక ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల పురోగతిని వివరించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చైనా 1 మోడల్‌కు గ్లోబల్ సమాధానం తెలంగాణ అవుతుందని అన్నారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి ఐవీ లీగ్ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తే తక్కువ ఖర్చు, సులభమైన వీసా విధానాలతో దక్షిణాది దేశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రపంచ స్థాయి విద్యా సంస్థలను ఆహ్వానించారు. భారతదేశంలో రోడ్లకు ఎక్కువగా నేతల పేర్లు ఉంటాయని హైదరాబాదులో ఆ ట్రెండ్ ను మార్చాలని తాము అనుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ముఖ్యమైన రోడ్లకు గూగుల్, మెటా, టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి కంపెనీ పేర్లను పెడతామని సీఎం అన్నారు. హైదరాబాద్‌లో రోడ్లకు నేతల పేర్లు పెట్టే ట్రెండ్ మార్చి.. ప్రముఖ కంపెనీల పేర్లు పెట్టాలని భావిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి విశ్వవిద్యాలయాలు తెలంగాణలో క్యాంపస్‌లు ఏర్పాటు చేయాలని సీఎం ఆహ్వానించారు. అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన మొదటి ప్రాధాన్యత అని వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే నూతన నగరంగా మారనుందన్నారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని పేర్కొన్నారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గత 23 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సీఎం వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సదస్సు ప్రారంభంలో తెలంగాణరైజింగ్ 2047 విజన్ ను ప్రదర్శించారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం ఢిల్లీలో వార్షిక సమావేశంలో విశేష ఆదరణ పొందింది. గ్లోబల్ ఇన్వెస్టర్లకు పెట్టుబడుల అవకాశాలు వివరించిన సీఎం ప్రసంగం, అంతర్జాతీయ వ్యాపార వర్గాలను ఆకట్టుకుంది. రేవంత్ రెడ్డి విజన్ బోల్డ్, క్లియర్, అచీవబుల్ అని సిస్కో మాజీ సీఈఓ, టెక్ దిగ్గజం జాన్ ఛాంబర్స్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ విజన్ పారదర్శకంగా, సాహసోపేతంగా, సాధించగలిగేలా ఉంది. ఆయన చెప్పిన ప్రాజెక్టులు, వాటి సామాజిక ప్రభావం ఎంతో ప్రేరణాత్మకంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు మా సభ్యులలో అత్యధికులం డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే గ్లోబల్ సమ్మిట్‌కు హాజరవుతాం అనిడా. ముఖేష్ ఆఘి అన్నారు. తెలంగాణ విజన్‌ను దగ్గరగా తెలుసుకోవాలని మేమంతా ఆసక్తిగా ఉన్నాం. . డిసెంబరు 8,9 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కానున్నట్లు అమెరికా–భారత్ వ్యూహాత్మక ఫోరం అధ్యక్షుడు ముఖేష్ ఆఘి తెలిపారు.

# ఆర్టీసీ ఆదాయ మార్గంలో పయనించేలా చేయండి

(మొదటి పేజీ తరువాయి)

కండక్టర్లతో జూమ్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. మహాలక్ష్మి పథకం వచ్చిన తర్వాత సంక్షోభంలో ఉన్న ఆర్టీసీ క్రమక్రమంగా లాభాల బాటలోకి వస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి నెల వారిగా వస్తున్న మహాలక్ష్మి టికెట్ ఆదాయమే కాకుండా అదనపు ఆదాయంపై దృష్టి సాధించాలని సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ సిబ్బందికి సూచించారు. తాజాగా ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఆర్టీసీ లో ఇప్పటి వరకు మహిళలాలు 237 కోట్ల జీరో టికెట్ ఉపయోగించుకున్నారని తెలిపారు. 7980 కోట్ల రూపాయలు ఆర్టీసీ కి ప్రభుత్వం చెల్లించి ందని వెల్లడించారు. టికెట్ ఆదాయంతో పాటు టికెట్ యేతర ఆదాయంపై దృష్టి సారించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులకు దిశా నిర్దేశర చేశారు. ఆర్టీసీ బస్సులు ,బస్ స్టేషన్ లలో / టీమ్ మిషన్ ల ద్వారా వచ్చే టికెట్ పై అడ్వటంల్గ÷జ్మెంట్స్ ద్వారా ఆదాయాన్ని మరింత పెంచాలని సూచించారు. ప్రస్తుతం నష్టాల్లో కొనసాగుతున్న తాండూరు, వికారాబాద్, బీహెచ్ఈఎల్, మియాపూర్, కుషాయిగూడ, దిల్‌సుఖ్‌నగర్, హకీంపేట్, రాణిగంజ్, మిథానితో పలు డిపోలు నష్టాల బారిన పడటానికి కారణాలు, స్థానిక పరిస్థితులు ఆయా డిపోలు లాభాల బాట పట్టడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం చేయడానికి ప్రత్యేక కమిటీ వేయాలని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డినీ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ప్రయాణికులకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచుకునేలా యాక్షన్ ఎలాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో ఇప్పటికే 500 వరకు ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయి. పీఎం ఈ –డ్రైవ్ కింద హైదరాబాద్ కి కేటాయించిన 2 వేల బస్సులు విడతల వారిగా రానుండడంతో అందుకు సంబంధించిన ఛార్జింగ్ స్టేషన్లు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.

# పెరుగుతున్న చలి తీవ్రత

**సిర్పూర్‌లో అత్యంత కనిష్టంగా 7.1 డిగ్రీలు**

**అప్రమత్తంగా ఉండాలని వైద్యుల హెచ్చరిక**



**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 13:** రాష్ట్రంలో చలి తీవ్రత రోజురోజుకు పెరిగిపోతున్నది. రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు పడిపోతుండటంతో చలిలో ప్రజలు వణికిపోతున్నారు. ఏజెన్సీ గ్రామాల్లో సింగిల్ డిజిట్‌కు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. గురువారం ఉదయం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో రాష్ట్రంలోనే అత్యంత కనిష్ఠంగా 7.1 డిగ్రీలుగా నమోదయింది. ఇక తిర్యాణిలో 8.2 డిగ్రీలు నమోదయింది. దీంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ఉదయం 8 గంటలు దాటినప్పటికీ చలి తీవ్రత తగ్గకపోవడంతో స్కూళ్లు, కార్యాలయాలు, రోజువారీ పనుల నిమిత్తం బయటకు వెళ్లేవారు ఇబ్బంది పడుతున్నారు. ఇక హైదరాబాద్‌లో అతితక్కువగా హెచ్‌సీయూలో 11.8 డిగ్రీలు రికార్డయింది. రాజేంద్రనగర్‌లో 12.9, మారేడుపల్లిలో 13.6 డిగ్రీల రికార్డయింది. ఉదయం 6 గంటల సమయంలో నగర శివార్లలోని ఇబ్రహీంపట్నంలో 11.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కాగా, మరో నాలుగు ఐదు రోజుల్లో చలి తీవ్రత మరింత పరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో ఎన్నడూ లేనట్టుగా చలి తీవ్రత బాగా పెరిగింది. ఒక్కసారిగా కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోయాయి. మరికొన్ని రోజులూ ఇదే పరిస్థితి ఉంటుందని, చలి మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలంగాణ రాష్ట్రం తీవ్ర చలి ప్రభావిత జోన్‌లో ఉందని ఈసారి కూడా అదే పరిస్థితి ఉంటుందని వాతావరణ నిపుణులు తెలిపారు. కనిష్ట ఉష్ణోగ్రతలు 8.5 డిగ్రీల వరకు పడిపోయే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇక చలి వాతావరణంలో జాగ్రత్తగా ఉండాలని, లేకుంటే ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మూడు, నాలుగు రోజులుగా శ్వాసకోశ సమస్యలు, జలుబు, దగ్గు, జ్వరాలతో ఆస్పత్రులకు వస్తున్న రోగుల సంఖ్య పెరుగుతోందని చెబుతున్నారు.రాష్ట్రంలో మరో మూడు నాలుగు రోజుల పాటు చలి తీవ్రత మరింతగా పెరుగుతుందని వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాత్రిపూట కనిష్ట ఉష్ణోగ్రతలు 8.5 డిగ్రీల నుంచి 12.5 డిగ్రీల మధ్య నమోదవుతాయని పేర్కొంది. చలి తీవ్రతకు సంబంధించి మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల లోపునకు పడిపోవచ్చని హెచ్చరించింది. మిగతా అన్ని జిల్లాల్లో 10–12.5 డిగ్రీల మధ్య కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయంటూ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

# ఎర్రకోట ఘటన వెనక నిప్పులాంటి నిజాలు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, నవంబర్ 13:**దేశ రాజధాని ఢిల్లీ నగరంలోని ఎర్రకోట వద్ద జరిగిన కారు పేలుడు ఘటన దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ పేలుడు కేవలం ఒక చిన్న సంఘటన కాదని, దీని వెనుక దేశ వ్యాప్తంగా భారీ ఉగ్ర దాడులకు ప్రణాళిక వేసినట్లు భద్రతా ఏజెన్సీలు గుర్తించాయి. ఈ కుట్రలో వైట్‌కాలర్ ఉగ్రవాదులు పాల్గొన్నట్లు దర్యాప్తు సంస్థలు పేర్కొన్నాయి. భారీ ఉగ్రదాడి చేసేందుకు.. పేలుడు పదార్థాలు నింపిన 32 కార్లను సిద్ధం చేసేందుకు అనుమానిత ఉగ్రవాదులు ప్లాన్ చేసినట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు వెల్లడించాయి. డిసెంబర్ 6న దాడులకు పాల్పడాలని ఉగ్రవాదులు భావించారని విచారణలు తేలింది. అందుకోసమే ఈ 32 కార్లను కూడా సిద్ధం చేసుకున్నారని దర్యాప్తులో తేలింది. ఈ 32 కార్లతో ఢిల్లీతో సహా దేశంలోని పలు నగరాల్లో ఏకకాలంలో దాడుల కోసం ఉపయోగించాలని అనుమానిత ఉగ్రవాదులు భావించినట్లు అధికారులు గుర్తించారు. నిందితులు దాడుల కోసం ఐ20, ఎకోస్పోర్ట్ వంటి కార్లను ఎంపిక చేసుకుని.. వాటిని పేలుడు పదార్థాలను నింపేందుకు వీలుగా మాడిఫై చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. సీరియల్ పేలుళ్లకు పాల్పడాలన్నదే వారి ప్రధాన ఉద్దేశమని భద్రతా ఏజెన్సీల దర్యాప్తులో తేలింది. ఈ కేసులో ఇప్పటి వరకు నాలుగు కార్లను గుర్తించారు. ఇవన్నీ పాత కార్లుగా తేలాయి. దాడుల కోసం పాత కార్లను ఉగ్రవాదులు కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికే బ్రెజ్జా, స్విఫ్ట్, ఎకోస్పోర్ట్ వంటి కార్లను పోలీసులు గుర్తించారు. బ్రెజ్జా కారు హర్యానాలోని ఫరీదాబాద్( ఈజీసతిటజీశిజీట)లోని అల్–ఫలాహ్ స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్ క్యాంపస్‌లో కనుగొనబడింది. అలానే ఎకోస్పోర్ట్ కారు బుధవారం రాత్రి హర్యానాలోని ఫరీదాబాద్‌లో కనుగొనబడింది. మరోవైపు ఈ 32 కార్ల ద్వారా నాలుగు వేర్వేరు లొకేషన్లలో దాడులకు వినియోగించాలని మొత్తం ఎనిమిది మంది అనుమానిత ఉగ్రవాదులు ప్రణాళిక వేసినట్లు ఇంటెలిజెన్స్ అధికారులు వెల్లడించారు.

ఈ దాడుల కోసం అవసరం అయ్యే పేలుడు పదార్థాల కొనుగోలుకు వైట్‌కాలర్ డాక్టర్లు నిధులు సమకూర్చారని పేర్కొన్నారు.

## విశాఖలో ట్రేడ్ సెంటర్‌కు శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు ఎండీ కిరణ్ వెల్లడించారు. డిజిటల్ ఆంధ్రప్రదేశ్, ఇండియా ఏఐ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా ఏఐ, క్లౌడ్ టెక్నాలజీలను ఉపయోగించి అత్యాధునిక ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్స్‌పై సెయిల్స్ సాఫ్ట్ వేర్ సంస్థ దృష్టిసారించనుంది. విశాఖ ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ప్రభుత్వ ఉన్నతాధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు. విశాఖ యూనిట్‌పై రెండుదశల్లో రూ.207.5 కోట్లు పెట్టుబడి పెట్టి.. 2,500 మందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు హరి బైర్రెడ్డి వెల్లడించారు. అడ్వాన్స్ ప్రొడక్ట్ డెవలప్‌మె, ఏఐ రీసెర్చ్, కస్టమర్ డెలివరీ ఎక్స్‌లెన్స్‌పై ఫినోమ్ దృష్టి సారించనుంది. 3 దశల్లో రూ.119.18 కోట్లు పెట్టుబడి పెట్టి, 2వేలమందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సీఈవో రమేష్ తెలిపారు. రాష్ట్రంలో ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, మెయింటెనెన్స్ సర్వీసెస్, ఐటీ సొల్యూషన్స్, ఐటీఓ సేవల డెలివరీ కార్యకలాపాలను ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సంస్థ చేపట్టనుంది.

# ఏనుగుల సంచారంపై ముందస్తు హెచ్చరికలు

(మొదటి పేజీ తరువాయి)

అధికారులతో గురువారం ఉదయం డిప్యూటీ సీఎం చర్చించారు. కిట్టయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆ కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయాన్ని సత్వరమే అందించాలని ఆదేశాలు జారీ చేశారు. తమిళనాడు అటవీ ప్రాంతం వైపు నుంచి వచ్చిన ఏనుగు మూలంగా ఈ ఘటన చోటు చేసుకుందని, అక్కడ కూడా సదరు ఏనుగు మూలంగా మరణాలు సంభవించాయని పవన్‌కు అటవీ శాఖ అధికారులు వివరించారు. మన రాష్ట్ర అటవీ ప్రాంతంలోకి వస్తోందని ట్రాక్ చేసిన వెంటనే సమీప గ్రామాల వారికి ముందుగానే తెలియచేశామని చెప్పారు. దీనిపై పవన్ కళ్యాణ్ స్పందిస్తూ.. ముందస్తు హెచ్చరికలను మరింత విస్తృతం చేయాలన్నారు. గ్రామాలవారీగా నూ, రైతులతోనూ సోషల్ మీడియా గ్రూప్స్ ఏర్పాటు చేసి వాటికి టెక్ట్స్ మెసేజ్‌లతో పాటు, వాయిస్ మెసేజ్‌లు కూడా పంపిస్తే సమాచారం తొందరగా చేరుతుందని అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనలు చేశారు.

# బీహార్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు రంగం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

243 రిటర్నింగ్ అధికారులు, 243 పరిశీలకుల ఈ ఓట్ల లెక్కింపును పర్యవేక్షించనున్నారు. ప్రతి టేబుల్ వద్ద ఒక సూపర్‌వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో– ఆబ్జర్వర్లతో సిబ్బందిని ఏర్పాటు చేశారు. అందుకోసం ఎన్నికల సంఘం 4,372 కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేసింది. అభ్యర్థులు నియమించిన 18 వేల మందికిపైగా ఏజెంట్స్ సైతం ఈ లెక్కింపు పక్రియను పర్యవేక్షిస్తారు. రాష్ట్రంలోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు రెండు విడతలుగా పోలింగ్ నిర్వహించారు. నవంబర్ 6వ తేదీన 121 స్థానాలకు, నవంబర్ 11వ తేదీన 122 స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. ఈ రెండు విడతల్లో ఓటర్లు భారీగా పోలింగ్ కేంద్రాలకు క్యూకట్టారు. దీంతో 67.13 శాతం పోలింగ్ నమోదయింది. 1951 తర్వాత.. ఆ రాష్ట్రంలో ఇంత భారీగా పోలింగ్ నమోదకావడం ఇదే తొలిసారి. ఇక ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధిస్తుందంటూ ఇప్పటికే ఎగ్జిట్ పోల్స్ సర్వేలు స్పష్టం చేశాయి. మరి ఏ పార్టీకి ఓటరు పట్టం కట్టాడనే దానిపై శుక్రవారం సాయంత్రానికి స్పష్టత రానుంది. మరో వైపు ఈ అసెంబ్లీ ఎన్నికలతోపాటు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఉప ఎన్నికల ఫలితాలు కూడా ఇదేరోజు ప్రకటించనున్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లును ఎన్నికల సంఘం సిద్ధం చేసింది. హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం సైతం ఉంది.ఈ అసెంబ్లీ స్థానానికిమంగళవారంఅంటే.. 11వ తేదీన ఉప ఎన్నికను నిర్వహించారు.

# పూణె–బెంగుళూరు రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

**ఎదురుగా వస్తున్న వాహనాలను ఢీకొన్న కంటెయినర్**

**దాదాపు 9మంది మృతి చెందినట్లు సమాచారం**

**తొలి అక్షరం/ముంబై,నవంబర్ 13:**మహారాష్ట్రలో పుణెళి – బెంగళూరు జాతీయ రహదారిలోని నవలే వంతెనపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వస్తున్న కంటైనర్ ట్రక్.. ఎదురుగా వస్తున్న వాహనాలను వేగంగా ఢీ కొట్టంది. ఆ వెంటనే ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో తొమ్మిది మంది మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. అదే రహదారిపై వెళ్లున్న వాహనదారులు వెంటనే స్పందించి.. పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులతోపాటు అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. అనంతరం క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అత్యధిక వేగంతో వస్తున్న కంటైనర్ ట్రక్.. నియంత్రణ కోల్పోయిందని పోలీసులు తెలిపారు. అందువల్లే ఈ ప్రమాదం జరిగిందని చెప్పారు. ఈ ప్రమాదంలో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు.. రంగంలోకి దిగి ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్నారు. ఉన్నతాధికారులు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

# సుప్రీం ఆదేశాలను పాటించని స్పీకర్

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యేల ఫిరాయింపు విచారణపై స్పీకర్ సుప్రీంను గడువు కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. పార్టీ మారిన ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుతో పాటు అన్నింటిపై సోమవారం విచారణ జరుపుతామని సుప్రీంకోర్టు తెలిపింది. ఈ కేసు రాష్ట్ర రాజకీయ భవిష్యత్తును, శాసనసభ పటిష్టతను ప్రభావితం చేయనుంది అనడంలో సందేహం లేదు. గతంలో ఒక పార్టీ నుంచి గెలిచి, మరో పార్టీలో చేరిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ కేసులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రస్తావన కూడా ఉండడం, ఈ విచారణకు మరింత ప్రాధాన్యతను తీసుకొచ్చింది. సోమవారం విచారణకు రానున్న ఈ కేసులో.. ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే దానిపై రాజకీయ వర్గాల్లో భారీ ఉత్కంఠ నెలకొంది. ఈ తీర్పు.. భవిష్యత్తులో రాజకీయ నాయకులు పార్టీలు మారే విధానాన్ని, ఫిరాయింపులకు పాల్పడే ధోరణిని పూర్తిగా మార్చేసే అవకాశం ఉంది. కేసు ప్రాధాన్యత నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇవ్వబోయే తుది తీర్పు.. ఫిరాయింపులను ప్రోత్సహించే పార్టీలకు, ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు ఒక కఠినమైన హెచ్చరికగా మారుతుందో లేదో వేచి చూడాలి.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఫీజులు కడతా...

(మొదటి పేజీ తరువాయి)

ఎస్ఎస్‌సీ బోర్డు పరీక్ష ఫీజును తానే కడతానని ప్రకటించారు. ఈ మొత్తాన్ని ఎంపీగా తనకు వచ్చే వేతనం నుంచి భరించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ అందించిన అంత్యోదయ స్ఫూర్తితోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. పదో తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు ఈ సందర్భంగా ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ అంశంపై హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందనకు రాసిన లేఖను ఆయన 'ఎక్స్'లో షేర్ చేశారు. ఏ ఖాతాలో ఈ మొత్తాన్ని డిపాజిట్ చేయాలనే విషయాన్ని తనకు తెలియజేయాలని కలెక్టర్‌ను కోరారు. అలాగే, పాఠశాలల వారీగా పదో తరగతి విద్యార్థుల వివరాలు, ఎంత మొత్తాన్ని జమ చేయాలనే వివరాలను కూడా తెలియజేయాలన్నారు. ఇదిలావుంటే కరీంనగర్‌లో ఇంతకుముందే ఇదే విధానాన్ని మరో కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రకటించారు.

# అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం

(మొదటి పేజీ తరువాయి)

విజ్ఞప్తి చేశారు. అలానే సోయాబీన్ ఎఫ్ఏక్యూ ప్రమాణాల్లో సడలింపు ఇవ్వాలని మంత్రి తుమ్మల కోరారు. వర్షాల ప్రభావంతో గింజల్లో రంగు మారడం, ముడతలు వచ్చాయి. ఔంఈఇఅ, ఔఅఅఈ సంస్థలకు పంటల నాణ్యత సడలింపు ఆదేశాలు ఇవ్వాలని కేంద్రాన్ని మంత్రి తుమ్మల కోరారు.రాష్ట్రంలో 3.66 లక్షల ఎకరాల్లో సోయాబీన్ సాగు చేశారని, ఎకరాకు 7.62 క్వింటాళ్ల సగటు దిగుబడి వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 48,757 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేయడంతో 14,519 మంది రైతులకు లాభం చేకూరిందని మంత్రి తెలిపారు. కనీస మద్దతు ధర కింద మొత్తం 16.85 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలుకు ఔంఈఇఅ, ఔఅఅఈ సంస్థలకు అనుమతి ఇవ్వాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. పత్తి కొనుగోళ్లలో ఎకరాకు 7 క్వింటాళ్ల పరిమితి అనేది రైతులకు నష్టం చేకూరుస్తుందని, ఆ పరిమితిని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పత్తి తేమ శాతం సడలించి, ఎకరాకు 11.74 క్వింటాళ్ల దిగుబడి ఆధారంగా కొనుగోలు కొనసాగించాలని కేంద్రానికి సూచించారు. పత్తి మొక్కజొన్న, సోయాబీన్ రైతులకు రక్షణ కల్పించేందుకు కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు విజ్ఞప్తి చేశారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి సాంబ పస్తం నవంబర్ 13:** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్నం రామ నరసయ్య ఆధ్వర్యంలో లయన్స్ చారిటబుల్ హాస్పిటల్ సుబేదారి హనుమకొండ వారి సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో లయన్ పిఆర్సి ఆరుట్ల వేణుగోపాల్ మరియు వారి వైద్య సిబ్బంది 150 మందికి ఐ స్క్రీనింగ్ నిర్వహించారు.కంటి శుక్లాల ఆపరేషన్ అవసరం ఉన్న 52 మందిని గుర్తించి వారిని హనుమకొండలోని కంటి ఆసుపత్రికి క్లబ్ యొక్క సొంత ఖర్చులతో పంపించడం జరుగుతుంది.ఈ వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు కంటి జబ్బుల గురించి అవగాహన సదస్సు నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ వైద్య శిబిరానికి వచ్చిన 150 మంది ప్రజలకు పులిహోర ప్యాకెట్లను అందించారు.ఈ కార్యక్రమంలో పిడిజి లు డాక్టర్ రాజేందర్ రెడ్డి,లయన్ తమ్మెర లక్ష్మీనరసింహారావు, జిఎంటి కో ఆర్డినేటర్ తుమ్మాటి వెంకట్ రెడ్డి, కూల్ గ్యాట్ డాక్టర్ పి కిరణ్ కుమార్ డిస్టిక్ ఎవల్యూషన్ చైర్మన్ రేగురి వెంకన్న,రీజియన్ చైర్మన్ దామెర సరేస్, జెడ్సి చిదురాల నవీన్,పిఆర్సి లు ఆరుట్ల వేణుగోపాల్, తమ్మెర విశ్వేశ్వరరావు, డాక్టర్ యాదగిరి రెడ్డి, ఆర్ఎస్ తంగళ్ళపల్లి వెంకటేశ్వర్లు,క్లబ్ సెక్రటరీ ముదుపు రవీందర్ రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్,పాస్ట్ ప్రెసిడెంట్లు మోహన్ రెడ్డి, వేణుగోపాల్,వీరభద్ర రావు,ప్రభాకర్, క్లబ్ జాయింట్ ట్రెజరర్ రమణారెడ్డి,క్లబ్ సభ్యులు కిన్నెర పాండు, గోపాల్,గోవింద రాజు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే సొంతింటి కల నెరవేరుతుంది:ఎమ్మెల్యే డా మురళీ నాయక్





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 13:** కాంగ్రెస్ పార్టీతోనే సొంతింటి కళ నెరవేరుతుందని శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ అన్నారు. గురువారం మండలంలోని నడివాడ గ్రామం శివారు రంగసాయిపేట గ్రామంలో పన్నాల ఉపేంద్ర బిక్షమయ్య అనే లబ్ధిదారుడు ఇంటి నిర్మాణం పూర్తి చేయగా, మహబూబాబాద్ నియోజకవర్గంలో మహబూబాబాద్ మండల కేంద్రంలో మొట్టమొదటి ఇల్లు గృహప్రవేశానికి ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి, లబ్దిదారుని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు లబ్ధిదారులతో కలిసి నూతన గృహప్రవేశంలో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు.తమ సొంత ఇంటి కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పట్ల కృతజ్ఞతలు వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని లబ్ధిదారులు తెలిపారు. నియోజకవర్గం పేద ప్రజలందరికీ గూడు,నీడ కల్పించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం ఇందిరమ్మ రాజ్యంలో పేదవారి సొంతింటి కల నెరవేరబోతుందని తెలిపారు.గత 10 సంవత్సరాల కాలంలో ఇల్లు లేని నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు అనుభవించారని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయల ఖర్చుతో సొంతింటి కల సహకారం చేస్తుందని తెలిపారు. నియోజకవర్గ మొత్తంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం అవుతున్నాయని మరో 1000 ఇండ్లను అదనంగా మంజూరు చేయించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేయిస్తామని పేర్కొన్నారు. ఈ మూడేళ్ల కాలంలో నియోజకవర్గంలో పూరిగుడిసె, రేకుల ఇల్లు, పాత మట్టి మిద్దెలు లాంటివి లేకుండా అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి ఇంటి ఇబ్బందులు తొలగించి సొంత ఇంటి కలనెరవేరుస్తామన్నారు.నూతన గృహాల్లో దేవుని ఫోటోలతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే డా మురళి నాయక్ చిత్ర పటలను ప్రత్యేకంగా అలంకరించారు. గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే వెంట జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్ నాయక్,మండల అధ్యక్షులు మిట్టకంటి రాంరెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు వెళ్లంశెట్టి వెంకన్న జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, అధికారులు,గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు,ఇందిరమ్మ ఇళ్లు కుటుంబ సభ్యులు,బంధువులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# మృతురాలు మర్రి ఐలమ్మ కుటుంబానికి 10వేల ఆర్థిక సహాయం

### అందచేసిన కసరబోయిన లింగయ్య యాదవ్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 13:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామానికి చెందిన మర్రి గణేష్ నిరుపేద కుటుంబం కావున వారి యొక్క తల్లి మర్రి ఐలమ్మ నిన్న రాత్రి మరణించినారు.మృతురాలి కుటుంబానికి యాదవ సంఘం అధ్యక్షులు తుమ్మల నరసయ్య సేవా సమితి అధ్యక్షులు శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి మాజీ డైరెక్టర్ కసర బోయిన లింగయ్య యాదవ్ రూ10.000/- రూపాయలు ఆర్థిక సాయం అందచేసినారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోయిలపాక చెమ్మయ్య,మాజీ యాదవ సంఘం అధ్యక్షులు మరియు అరూర్ సహకార బ్యాంకు డైరెక్టర్ ఆవుల స్వామి,మాజీ వార్డు మెంబర్ ఇరటి అర్జున్,కసిరి బోయిన అంజయ్య,మర్రి అంజయ్య,పాక నరసింహ,కసర బోయిన చిన్న నరసింహ, జీనుకాల సాలయ్య,జింకల స్వామి,జింకల మల్లేశం,ఆవుల అంజయ్య,యాట రమేష్, తదిత్తులు పాల్గొన్నారు.



# ప్రైవేటు పాఠశాలలపై దాడులు చేస్తే ఊరుకోం

### • ట్రస్మ జిల్లా ప్రధాన సలహాదారు ముత్తినేని జయప్రకాష్




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 13:** ప్రైవేటు పాఠశాలలపై విద్యార్థి సంఘాల పేరిట అరాచక శక్తులు దాడులకు పాల్పడితే ఊరుకోబోమని ట్రస్మ జిల్లా ప్రధాన సలహాదారు ముత్తినేని జయప్రకాష్ తెలిపారు.వరంగల్ లోని ఓ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యంపై ఆగంతకుల దాడిని నిరసిస్తూ ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మా ) ఆధ్వర్యంలో గురువారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో పాఠశాలల బంద్ చేపట్టారు. అనంతరం పట్టణంలోని జాతీయ రహదారిపై నిరసన ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా జయ ప్రకాష్ మాట్లాడుతూ.. విద్యార్థి సంఘాలు, పాఠశాలల యాజమాన్యాలు కలిసి పనిచేస్తే విద్యార్థులకు మంచి విద్య అందించే వీలుంటుందన్నారు. విద్యార్థి సంఘాల పేరిట కొంతమంది యువకులు పాఠశాలలపై దాడి చేస్తూ విద్యార్థులను, ఉపాధ్యాయులను, పాఠశాలల యాజమానులను భయపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థి సంఘాల పేరుతో వచ్చే వారు సైతం తాము విద్యార్థులమేనని విషయాన్ని గుర్తుంచుకోవాలని, భవిష్యత్ లో ఇలాగే వ్యవహరిస్తే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై దాడులు చేస్తే ట్రస్మా తరపున చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు కేతిరెడ్డి నరేష్ రెడ్డి,తాళ్లపల్లి రమేష్ గౌడ్, మధుకర్ రెడ్డి,వేముల రమేష్, మొగుళ్ళ రవీంద్రనాథ్,రవీందర్, నాగిరెడ్డి,కృష్ణ,శ్రీనివాస్, మైఖేల్, గండి వెంకన్న గౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చద్దన్నంతో ఆరోగ్యం సాధ్యం: టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 13:** చద్దన్నంలో ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు.తొర్రూర్ పట్టణంలోని ఎస్బిఐ బ్యాంకు సమీపంలో ఏర్పాటు చేసిన మన చద్దన్నం భోజనశాలను గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....చద్దన్నం ఇప్పుడు అమెరికా రెస్టారెంట్లలోనూ దొరుకుతుందని, కర్డ్ రైస్ అంటూ అమ్మేసే ఈ చద్దన్నంతో ఎన్నో పోషకాలు శరీరానికి అందుతున్నాయన్నారు. పాత రోజుల్లో రాత్రి కాస్త అన్నం మిగిలితే చిన్నతనంలో అమ్మ కాసింత నీరు, పెరుగు, కలిపి, చిన్న ఉల్లిపాయ జోడించి ఉంచేదని,ఉదయం దానినే టిఫిన్ కింద పెట్టేవారన్నారు. వేసవిలో ఇది కడుపులో చల్లగా ఉంటుందన్నారు. ఇప్పటి రోజులో కాస్త మిగిలిన అన్నాన్ని బయట పారేసి,దోసెలు,పూరీలని పరుగులు పెడుతున్నారన్నారు. రాత్రి అన్నం చలవ చలవ చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, కందాడి అచ్చిరెడ్డి,మంగళపల్లి రామచంద్రయ్య,జీనుగా సురేందర్ రెడ్డి,ముద్దం మహబూబ్ రెడ్డి,ముద్దసాని సురేష్, కృపాకర్ రాజు, బసన బోయిన మహేష్, పాల శ్రీనివాస్,హొటల్ నిర్వాహకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గా కాటన్ ఇండస్ట్రీలో తనిఖీ నిర్వహించిన జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ





**తొలి అక్షరం/నెక్కొండ నవంబర్ 13:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం కె,సురేఖ జిల్లా మార్కెటింగ్ అధికారి వరంగల్ నుండి శ్రీ దుర్గ కాటన్ ఇండస్ట్రీస్ నెక్కొండ ను సందర్శించి అక్కడున్న రైతులను విచారణ చేసి రైతుల నుండి మిల్లు వారు ఏమైనా కటింగ్ చేస్తున్నారా, అని అడుగగా వారు మాకు ఎలాంటి కటింగులు చేయడం లేదని, తెలియజేసినారు. మరియు కప్పస్ కిసాన్ యాప్ ద్వారా అమ్ముటకు మా పూర్తి వివరాలు కనపడలేదు. అని తెలియజేయడం జరిగినది, మిల్లు యాజమాన్యం కి మరియు సిసిఐ అధిరులకు మార్కెట్ సిబ్బందికి రైతు స్వేచగా అమ్ముకొనుటకు రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించాడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో సిపిఓ వినాయక మార్కెట్ సభ్యులు బొమ్మెర బోయిన రమేష్, మార్కెట్ సిబ్బంది మరియు రైతులు రామారావు అనంతారం వద్దే విజేందర్ అప్పలరావుపేట, మర్రి కుమారస్వామి, జాటోత్ తిరుపతి కల్లెడ, బాధవత్ సంతోష్ చౌటపల్లి, రాము పెద్దకొర్పొలు, మెడిద వెంకన్న సాయిరెడ్డి పల్లి,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు త్రవ్వారు మోరీలు మరిచారు

### పేరుకే మోత్కూర్ మున్సిపాలిటీ పనులు మాత్రం అధ్వానం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 13:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీలోని పాత బస్టాండ్ నుండి అంగడి బజార్ వరకు పాత సీసీ రోడ్డు తీసేసి రోడ్డు వెడల్పు కార్యక్రమం చేపట్టి నెల రోజులు గడుస్తున్న పట్టించుకోని అధికారులు డ్రైనేజీ వాటర్ రోడ్డు మీదకి ప్రవహిస్తూ... వస్తుండడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అక్కడ ఉండే డ్రైనేజీ పెద్దమోరి లోకి కలపాలని కోరుతున్నారు. ప్రజలు రోగాల బారిన పడకుండా అక్కడ పారే నీరును రోడ్డుపైకి రాకుండా చేయాలని అక్కడి ప్రజానీకం కోరుతున్నారు.ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని వాపోతున్నారు.ఇకనైనా మున్సిపల్ అధికారులు స్పందించి ఈ డ్రైనేజీ నీరును రోడ్డుపైకి రాకుండా చేయాలని అక్కడి ప్రజానీకం కోరుతున్నారు.

# ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఫర్టిలైజర్స్ విక్రయించాలి



**తొలి అక్షరం/దంతాలపల్లి నవంబర్ 13:** ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఎరువులను విక్రయించాలని వ్యవసాయాధికారి వాహిని అన్నారు గురువారం మామే మండల కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలను అకస్మికంగా తనిఖీ చేసి రిజిస్టర్లను పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు విత్తనాలు ఎరువులు, అమ్మే సమయంలో తప్పక రసీదులను ఇవ్వాలని లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు యాసంగి సీజన్లో రైతులకు సరిపడా ఎరువులను అందిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో ఏఈవోలు దీక్షిత్ కుమార్ శిరీష ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బాలల దినోత్సవం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 13:** వచ్చింది వచ్చింది నెహ్రూ జన్మదినం.తెచ్చింది తెచ్చింది బాలల దినోత్సవం.ఉదయించే కిరణాలు బాలలు.ప్రగతికి బాటలు బాలలు.ఆకాశాన్ని వెలిగించే నక్షత్రాలు రేపటి బావి పౌరులు.భావితరానికి వెలుగు దివ్వెలు చిరునవ్వు నేస్తాలు బాలకార్మిక వ్యవస్థ అంతమైన రోజే నిజమైన బాలల పండుగ ఆ రోజు కోసం కలలు కనడం మాత్రమే కాదు దాన్ని సాధించడానికి మనమంతా కంకణ బద్ధులమై ప్రతిఒక్కరూ కృషిచేయాలని కోరుకుంటూ పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పత్తిపాటి మంజుల.

# భారత జాతీయ మహిళా సమాఖ్య మండల కౌన్సిల్ సమావేశం




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 13:** భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) మండల కౌన్సిల్ సమావేశం ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహిళా సమాఖ్య జిల్లా గౌరవ అధ్యక్షురాలు గుర్రం రాజమణి హాజరై మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా ఆరు గ్యారంటీలు వెంటనే అమలు చేయాలని , అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరారు. రేషన్ కార్డుల పంపిణీలో జాప్యం జరగకుండా చూడా లని అన్నారు. అర్హులైన వారికి పెన్షన్ పెట్టుకోవడానికి ఆన్లైన్ సైట్ ఓపెన్ చేయాలని కోరారు. నూతన కమిటీ ఎన్నుకున్నారు. మహిళా సమాఖ్య మండల కార్యదర్శిగా సంఘపాక రేణుక, అధ్యక్షురాలుగా సుధగాని మంగమ్మ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో దుర్గపతి జయమ్మ, జల్డి వజ్రమ్మ, చాడ లక్ష్మి, కొమ్ము సరళ, ఎండి నసీం, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# యాంటీ డ్రగ్స్ పోస్టర్ ఆవిష్కరణ

**తొలి అక్షరం/ఏన్కూర్ 13 నవంబర్:** యాంటీ డ్రగ్స్ పోస్టర్ను ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సింహాచలం కళాశాల ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సింహాచలం మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని మంచి భవిష్యత్తుతో విద్యను అభ్యసించి ఉన్నత పదవులు అధిరోహించాలని విద్యార్థులను కోరారు. అనంతరం యాంటీ డ్రగ్ పోస్టర్ ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేయించారు యాంటీ డ్రగ్. ఈ కార్యక్రమంలో సింహాచలంతో పాటు కళాశాల సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు



## రైతుల ధాన్యం కొనుగోలు వేగవంతం

**రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నారు మాజీ కో ఆప్షన్**

**వడ్లు అమ్మిన రైతులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా డబ్బులు అందుతున్నాయి**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 13:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోళ్లు చేపడుతున్నారని మాజీ కో ఆప్షన్ మెంబర్ దంతూరి మల్లయ్య గౌడ్ అన్నారు.సుద్దాల పి ఏ సి ఎస్ ఆధ్వర్యంలో ఇప్పటికే 17 లోడులు 5005 బస్తాల ధాన్యం కొనుగోలు చేశారు. అనంతరం ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ప్రకారం ధాన్యం కొనుగోలు చేస్తున్నారని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండ ఉండాలి అనే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలు నడుస్తున్నాయని తెలిపారు. ధాన్యం రైతులు ఏ మాత్రం అధైర్య పడవద్దని,ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నారని అన్నారు.సుద్దాల గ్రామంలో ధాన్యం కొనుగోలు సమర్ధవంతంగా నిర్వహించడం జరుగుతుందని వివరించారు.ఈ పరిశీలనలో దంతూరి మల్లయ్య గౌడ్,గడ్డమీది కిషన్ గౌడ్, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, ఏఈఓ ఎలా నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వధించిన భువనగిరి పార్లమెంటు బిఆర్ఎస్ ఇంచార్జి క్యామ మల్లేష్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 13:** యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ మండలం ఎల్లంబావి గ్రామ వాస్తవ్యులు కంకల జంగమ్మ - బీరయ్య కురుమ కుమారుడు శ్రీకాంత్ కురుమ-దివ్యశ్రీ వివాహ వేడుకకు హాజరై వధువరులను ఆశీర్వ దించిన భువనగిరి పార్లమెంటు బిఆర్ఎస్ ఇంచార్జ్ క్యామ మల్లేష్.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ నవంబర్ 13:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన తోకల కుమార్ కి 58000?,సలీమా కి 13500? ల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్కి అశోక్,డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, కునుసోత్ నైజాం, మైనార్టీ కాంగ్రెస్ నాయకులు ఎండీ అన్వర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావుల తిరుపతిరెడ్డి, బూరుగు నరేష్, మాలోత్ శివలాల్ నాయక్ పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**తొలి అక్షరం/నెక్కొండ నవంబర్ 13:**వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నుండి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి పలు అభివృద్ధి పనుల కొరకు నిధులు మంజూరు చేయాలని కోరిన నర్సంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.ఎమ్మెల్యే ప్రతిపాదనల పై సానుకూలంగా స్పందించిన సీఎం, నర్సంపేట నియోజకవర్గ పరిధిలోని రోడ్లు భవనాలు మరియు వివిధ అభివృద్ధి కార్యక్రమా లకు సంబంధించిన నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.



## చేనేత పరిశ్రమ పరిరక్షణ,హామీల అమలుకై జరిగే ధర్నాను జయప్రదం చెయ్యండి

**● చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 13:** చేనేత పరిశ్రమ పరిరక్షణ,హామీల అమలు,చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికై నవంబరు 20న చేనేత కమిషనర్ హైద్రాబాద్ కార్యాలయం ముందు జరిగే మహాధర్నాలో చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చెయ్యాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు పిలుపు నిచ్చారు. మోత్కూర్ మండల కేంద్రంలోని చేనేత భవనం ముందు ధర్నాకు సంబందించిన కరపత్రాలను చేనేత కార్మికులతో కలసి ఆవిష్కరించ్చారు.అనంతరం ఆయన మాట్లాడుతూ చేనేత పరిశ్రమ పరిరక్షణ, కార్మికుల సంక్షేమాన్ని,ఇచ్చిన హామీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని విమర్శించ్చారు.ఎన్నడూ లేని విధంగా నూలు రంగులు ముడిసరుకులపైనే కాక,నేసిన బట్టలపై కూడ జీఎస్టీ పేరుతో పన్నులు వేసి మోడీ ప్రభుత్వం పదేండ్ల పాలనలో చేనేత రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని, హౌజ్ కం వర్క్ షెడ్, ఐసీఐసీఐ లోంబార్డ్, హెల్త్ ఇన్సరెన్స్ లాంటి అనేక సంక్షేమ పథకాలను బీజేపీ ప్రభుత్వం రద్దు చేయడమే కాక, చేనేత హైండ్లుమ్ బోర్డు కూడ ఎత్తివేసిందని అన్నారు.రాష్ట్రంలో చేనేత కార్మికులకు రుణమాఫి ప్రకటించి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తుందని, నిధులు కూడ విడుదల చేసినట్లు ప్రకటన చేసిన ప్రభుత్వం,ఇప్పటికి అమలు చేయలేదని అన్నారు. నేతన్న భరోసా కాగితలకే పరిమితమైందని,సహకార వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ,చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేస్తుందని విమర్శించ్చారు. నేతన్న బీమా జాప్యం చేయకుండా మరణించిన వారి కుటుంబాలకు అందించాలని, చేనేతపై జీఎస్టీ పూర్తిగా తొలగించి,రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన చేనేత రుణమాఫి, నేతన్న భరోసా అమలు చేస్తూ, త్రిఫ్ట్ ఆర్డీ 2 బకాయిలను వెంటనే జమ చెయ్యాలని కోరుతూ నవంబరు 20న జరిగే చేనేత కమిషనర్ కార్యాలయం ముందు నాంపల్లి హైదరాబాద్ లో జరిగే మహాధర్నాలో చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత విభాగం రాష్ట్ర ఉపాధ్యాక్షులు పోచం కన్నయ్య,చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కూరపాటి రాములు,నాయకులు పసునూరి యాదయ్య,తాటి లక్ష్మణ్,గుర్రం అంబాదాసు,పోచం రాజు,తవిటి హరినాద్,కందుల వెంకన్న,రేగోటి సత్యనారాయణ,రేగిటి యాదగిరి, పసునూరి సురేష్,దోర్నాల మచ్చగిరి,ఏలూరి మచ్చగిరి, వేముల దశరద,బండారు వాసు, పాల్గొన్నారు.

## లింగ సమానత్వంపైన రెండో రోజు సమావేశం

**● ముఖ్య అతిథిగా సోడాబత్తిని అంబేద్కర్**





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 13:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని మండల సమైక్య కార్యాలయంలో నీడ్స్ స్వచ్ఛంద సంస్థ మరియు బాస్కో సేవా కేంద్రం హైదరాబాద్ వారు ఏర్పాటు చేసినటువంటి లింగ సమానత్వం అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రీజినల్ కోఆర్డినేటర్ సోడా బత్తిని అంబేద్కర్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి అమ్మాయి విద్య వైద్యంతో పాటు రాజకీయ రంగంలో కూడా అమ్మాయిలు అబ్బాయిలతో సమానంగా రాణించాలని ఆయన అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తే సమాజం మరియు మన దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుంది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నీడ్స్ ఎన్జీవో డైరెక్టర్ కానుగంటి శ్రీశైలం సంస్థ డైరెక్టర్ సోమన్న మరియు మహిళా సంఘాల అధ్యక్షురాల్లు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ దుస్థితికి గత పాలకుల నిర్వాహకమే...

**● నిధులు గోల్ మాల్, నాసిరకం పనులు**





**తొలి అక్షరం/మహబూబాబాద్ నవంబర్ 13:** పురపాలక సంఘ పరిధిలోని పలు ప్రాంతాల దుస్థితికి గత పాలకుల నిర్లక్ష్యమే అని భారత కమ్యూనిస్టు పార్టీ పురపాలక సంఘాలు మాజీ ఫ్లోర్ లీడర్ అజయ్ సారధి రెడ్డి అన్నారు. గురువారం పురపాలక సంఘ కార్యాలయం ఎదుట భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు పురపాలక సంఘ పరిధిలోని 11వ వార్డు గోపాలపురం ప్రజలకు కష్టాలు సమస్యలను పరిష్కరించాలని పురపాలక సంఘ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘ కమిషనర్ రాజేశ్వర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోపాలపురం లో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.గత బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నిర్వాకం వల్లనే గోపాలపురం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. ఇల్లు పీకి పందిరి వేసిన చందంగా బీడీ రోడ్డును ధ్వంసం చేసి రోడ్డు వేస్తామని నిధులు గోల్మాల్ చేసి వీటి రోడ్ వేయకుండానే నామమాత్రంగా పనులు వదిలేసి గోపాలపురం ప్రజలకు తీవ్ర కష్టాలే మిగిల్చారని ఆవేదన వ్యక్తం చేశారు. గోపాలపురం ప్రజలకు గత 40 ఏళ్లుగా ఒరిగిందేమీ లేదన్నారు టిఆర్ఎస్ పాలనలో నిధులు వెచ్చిస్తామని గోపాలపురం ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని పూర్తిగా ధ్వంసం చేశారన్నారు ప్రజల రవాణాకు రోడ్డు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే సంబంధిత అధికారులు వీటి రోడ్డు వేసి వారిని ఆదుకోవాలని అన్నారు గోపాలపురంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లేక తాగునీటి కష్టాలు తీరడం లేదన్నారు వీధిలైట్లు లేక సరియైన స్తంభాలు లేక చీకటి మయాయంలో గోపాలపురం ఉందన్నారు. కట్టపై బ్రిడ్జి నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గోపాలపురం సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు చొరవ చూపాలని ఎమ్మెల్యే, ఎంపీ ప్రత్యేక చొరవచూపి అభివృద్ధి చేయాలని కోరారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కమిషనర్ కి వినతి పత్రం అందించారు స్పందించిన మున్సిపల్ కమిషనర్ గోపాలపురం వార్డును సందర్శించి సమస్యలన్నీ పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. వినతిపత్రం సమర్పించిన వారిలో పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న వెలుగు శ్రావణ్ ఆబోతు అశోక్ జలగం ప్రవీణ్ ఐలయ్య కృష్ణ శంకర్ ఉపేందర్ తండ శ్రీనాథ్ కాదం శ్యాంప్రసాద్ యాదవ్ నక్క నాగార్జున జూలకంటి వేణు రాగం మల్లయ్య రాజు షరీఫ్ బయ్య మంగమ్మ సుగుణ బాలాజీ రమేష్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో అల్ట్రా స్కానింగ్ చేయకుండా ప్రైవేట్ హాస్పిటల్స్‌కు సహకరిస్తున్న జిల్లా ఆసుపత్రి వైద్య సిబ్బంది




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 13:** యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో ఈ జిల్లాకు సంబంధిం చినటువంటి అనారోగ్యానికి గురైనటువంటి పేద ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న ప్రజా సేవలో భాగంగా పేద ప్రజలు అనారోగ్యంతో ఉన్నప్పుడు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కొన్నికొన్ని టెస్టుల కోసము డాక్టర్లు వైద్య పరీక్షల కోసం రాసినప్పుడు పనిచేయడం లేదని సాకు చెబుతూ లేక సారు ఈ చిట్టిలో ఏం రాయలేదని మధ్యపెట్టి టెస్టులు చేయకుండా పేద ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతూ నిర్లక్ష్యానికి పాల్పడుతూ, అల్ట్రా సౌండ్ స్కానింగ్ దగ్గర వైద్యులు సూచించినటువంటి డిస్పెన్సరీ చిట్టిలో రాసినటువంటి అల్ట్రా సౌండ్ స్కానింగ్లు చేయకుండా, రోగులు ఎంతో బాధలో ఉండి అనారోగ్య కారణాలవల్ల ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి వైద్యం కోసం వస్తే నానా సాకులు చెబుతూ, నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ వైద్య సదుపాయాలు అందకుండా ప్రైవేట్ హాస్పిటల్స్ ని ప్రైవేట్ ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లను సంప్రదించే విధంగా, ప్రభుత్వ డాక్టర్ రాసిన చిట్టిని ప్రైవేట్ హాస్పిటల్స్ లో చూపిస్తే తేలికగా దానికి సంబంధించినటువంటి ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ లు వెంటనే చేస్తున్నారు.అదే చిట్టిని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వైద్య సిబ్బందికి చూపిస్తే,అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్ దగ్గర డాక్టర్ ఇందులో ఏమీ రాయలేదు అంటూ ఇన్షియల్ వెయించుకొనీ రండి మరోసారి చేసుకొని రండి అప్పుడు స్కానింగ్ చేస్తాము లేని పక్షంలో ఇంకేవో సాగులు చెప్పి మొత్తం మీద ప్రైవేట్ ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లకు ప్రైవేట్ హాస్పిటల్స్ కు వెళ్లే విధంగా సిబ్బంది ప్రోత్సహిస్తూ ప్రజల ఆయురారోగ్యాలతోటి చెలగాడటం ఆడుతూ ఈ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వము ప్రజల సౌకర్యార్థము ప్రజా ఆరోగ్య విషయాలలో పూర్తిస్థాయిలో వైద్య సదుపాయాలను సమకూర్చి వైద్యం చేయమని చెప్తుంటే, ప్రభుత్వానికి వ్యతిరేకంగా సిబ్బంది ప్రవర్తిస్తున్నారు.ప్రజా ఉపయోగ అవసరాల కోసము రోగుల అవసరాల కోసం ఉపయోగించే మూత్రశాలలకు సైతం తాళాలు వేసుకొని అపరిశుభ్రంగా ఉంచుకుంటూ నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తూ పేద ప్రజల ఆయురారోగ్యాలతోటి చెలగాటమాడుద్దని సంబంధిత యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళమని, జిల్లా పరిపాలన అధికారి జగన్ కి ఇట్టి విషయాన్ని వినతి పత్రం ద్వారా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజు, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్, సేవాలాల్ పట్టణ అధ్యక్షులు డాకూరి ప్రకాష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుమ్మిడేల్లి రమేష్,బత్తిని జితేందర్,శ్రీనివాస్, జానీ,ప్రేమ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సహకార సంఘం అధికారిని నీరజతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రావుల హరీష్ రెడ్డి.



**తొలి అక్షరం/నెక్కొండ నవంబర్ 13:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,రెడ్లవాడ సొసైటీ చైర్మన్ సంపత్ రావు,నెక్కొండ మండలం రెడ్లవాడ సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రా లను వెంకటాపురం తోపనపల్లి అలంకానిపేట లలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సహకార సంఘం జిల్లా అధికారిని నీరజ తో కలిసి ప్రారంభించిన, నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, సొసైటీ చైర్మన్ సంపత్ రావు,నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కీ అశోక్ డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ,మండల కోశాధికారి కెవి సుబ్బారెడ్డి,నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్,రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, కొత్తపల్లి రత్నం బ్లాక్ కాంగ్రెస్ నాయకులు సముద్రాల కనకయ్య,వంగాల బాబు ఆయా గ్రామాల రైతులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

**దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు**





**తొలి అక్షరం మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 13:** రైతు పండించిన చివరి ధాన్యపు గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తామని శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ తెలిపారు. గురువారం మండలంలోని కంబాలపల్లి, ముడుపుగల్ గ్రామాల్లో ఐకేపీల ద్వారా ధాన్యం కొనుగోలు సెంటర్లను శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ.. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకేపీ సొసైటీల ద్వారా సెంటర్లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ధాన్యంలో తేమశాతం 17కి మించకుండా ఉండాలని, బాగా ఎండబెట్టి తాలు, మట్టి లేకుండా ఉండే విధంగా చూడాలని, 41 కేజీలు మాత్రమే తూకం వేసి ఆన్లైన్‌లో అప్లోడ్ కాగానే మూడు రోజుల వ్యవధిలో ఖాతాల్లో డబ్బులు జమచేస్తారని తెలిపారు.సంబంధిత రైతు భూమికి సంబంధించిన ఏ గ్రేడ్ మద్దతు ధర రూ.2389, సాధారణ రకం రూ.2369, సన్నరకం ధాన్యంకు అదనంగా బోనస్ రూ.500 ఇస్తారని తెలిపారు. గత సీజన్ బోనస్ డబ్బులు అకౌంట్లో పడలేదని కొందరు రైతులు ఎమ్మెల్యే అడుగగా త్వరలో గతంలో కూడా ఇవ్వని అమౌంట్ అకౌంట్లో పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,మండల నాయకులు, పట్టణ నాయకులు, యూత్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు,మహిళా సంఘాల నాయకులు, ఐకెపి సెంటర్ నిర్వాహకులు రైతులు హామాలీలు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసిన త్రిపురారం పోలీసులు

**1.6 కేజీ గంజాయి సీజ్, 3 మొబైల్స్, 1100 నగదు, ఒక బైక్ స్వాదినం**





**తొలి అక్షరం/మిర్యాలగూడ/నవంబర్ 13:** తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మాదకద్రవ్యాల నిర్మూలన భాగంలో మిషన్ పరివర్తనలో భాగంగా నల్గొండ ఎస్పీ శరత్చంద్రపవర్ ఆదేశాల మేరకు గంజాయి, మాదాకా ద్రవ్యాల అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపి గురువారం త్రిపురారం గ్రామ శివారులో గల గంగ దేవరమ్మ గుడి వద్ద కొంతమంది గంజాయి సేవించడం కొరకు గంజాయి తెచ్చుకున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై నరేష్ సిబ్బందితో వెళ్లి నలుగురు యువకులను గంజాయి కలిగి ఉన్న కవర్తో పట్టుబడి చేసి వారి వద్ద నుండి ఒక నీలం రంగు ఫాల్టిన్ కవర్లో ఉన్న గంజాయి ప్యాకెట్ను, మూడు సెల్ ఫోన్లు, 1100 రూపాయలు నగదు, ఒక బైక్ స్వాధీనపరుచుకున్నారు నేరస్థుల వివరాలు1. కొమ్మర శివ, తండ్రి శ్రీనివాసరావు, వయసు 32, మాచర్ల టౌన్ పల్నాడు జిల్లా2. పిల్లి మణికంఠ తండ్రి శ్రీను వయసు 20 ముది మాణిక్యం గ్రామం అడిదేవులపల్లి,3. దండు వినోద్ తండ్రి కొడుకులు వయసు 24, గ్రామం పెద్దదేవలపల్లి మండలం మాడుగుల పల్లి 4. బంటి కోటేష్ తండ్రి నాగయ్య వయసు 24 పెద్దదేవులపల్లి 5. చల్ల అంజి, నివాసం మాచర్ల పట్టణం పరార్ లో ఉన్నాడు ఈ కేసును మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో ఇట్టి కేసును ఛేదించడంలో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన హాలియా సర్కిల్ ఇన్స్పెక్టర్ డి సతీష్ రెడ్డి, త్రిపురారం ఎస్సై కే నరేష్, హెడ్ కానిస్టేబుల్ వీరయ్య, శ్రీను, చంద్రశేఖర్, నాగేశ్వరరావు, ఆర్ శ్రీనివాస్, హోంగార్డు రఫీ, చాంద్ పాషా, ఇబ్రహీం, కవితలను జిల్లా ఎస్పీ శరత్చంద్రప్రవర్ ప్రత్యేకంగా అభినందించారు

# భూభారతి,రెవెన్యూ, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం చేస్తే చార్జీలు తప్పవు: కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరిక



**తొలిఅక్షరం/భూపాలపల్లి (నవంబర్14):** భూ భారతి, రెవెన్యూ సదస్సులు, సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారంలో ఆశించిన స్థాయి ప్రగతి కనబడకపోవడంతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మండల తహసిల్దార్లను తీవ్రంగా హెచ్చరించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%–%"శనివారం వరకు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి. లేదంటే చార్జీలు ఫ్రేమ్ చేయాల్సి వస్తుంది" అని స్పష్టం చేశారు.రెవెన్యూ సదస్సులు జరిగిన ఆరు నెలలు గడిచినా ఇంకా దరఖాస్తులు పెండింగ్‌లో ఉండడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. "ప్రజల సమస్యల పరిష్కారం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.అందుకోసం అధికారులు రేయింబవళ్లు పనిచేయాలి"అని సూచించారు.దరఖాస్తుల తిరస్కరణ సమయంలో సరైన కారణాలను పోర్టల్‌లో నమోదు చేయాలని కూడా ఆయన ఆదేశించారు.ప్రతి వారం సిసిఎల్ఏ సమీక్ష జరుగుతోందని,ఇకపై ఏ జాప్యానికీ అవకాశం లేదని కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ రవి, అన్ని మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టం చేయాలి

**పార్లమెంట్లో రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలి**

**ధర్మ పోరాట దీక్షను ప్రారంభించిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ**





**తొలి అక్షరం:వలిగొండ, నవంబర్, 13:** బీసీలకు విద్య, ఉద్యోగ రాజకీయ రంగాలో42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ వలిగొండ మండల కేంద్రంలో గురువారం బీసీ సంఘం జిల్లా నాయకుడు సాయిని యాదగిరి ఆధ్వర్యంలో ధర్మ పోరాట దీక్షను చేపట్టారు. ఈ దీక్షా శిబిరానికి అఖిలపక్ష పార్టీ లు ,వివిధ కుల సంఘాల సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు నా యకులు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే వరకు కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలన్నారు. రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. బీసీలకు న్యాయమైన డిమాండ్ 42 శాతం రాజకీయ ,ఉద్యోగ భద్రత కు రిజర్వేషన్ల అమలుకై పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య,బి.ఎస్.పి జిల్లా ఉపాధ్యక్షులు గుండు కృష్ణ గౌడ్, మండల అధ్యక్షులు సుక్క శ్రీకాంత్, టి యు జేఏసీ రాష్ట్ర నాయకులు గాజుల యాదగిరి,డి.ఎస్.పి జిల్లా నాయకులు రాకేష్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్,గంధమల్ల శ్రీనివాస్, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు: మిర్యాలగూడ రూరల్ ఎస్సై ఎం లక్ష్మయ్య




**తొలి అక్షరం/నవంబర్ 13/మిర్యాలగూడ:** గురువారం ఉదయం నమ్మదగిన సమాచారం మేరకు ఆలగడప గ్రామ శివారులో అక్రమముగా ఇసుకను తరలిస్తున్నారు అనే సమాచారం మేరకు ఆలగడప గ్రామ శివారులోని మూసి వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, అక్కడ ఒక ఇసుక ట్రాక్టర్ ఉండగా దాని డ్రైవర్ని పర్మిషన్ కు సంబంధించిన పత్రాలు ఇవ్వమని అడుగగా ఇసుకలోడు ట్రాక్టర్కు సంబంధించిన ఎలాంటి అనుమతి పత్రాలు గాని పర్మిషన్ గాని లేవని తెలుపగా, వెంటనే అట్టి ట్రాక్టర్ నెంబర్ పరిశీలించగా Ap 39UR 2673 ట్రాలీ నంబర్లేదు, అట్టి ట్రాక్టర్ డ్రైవరు, యాజమాని వివరాలు ఆలగడప గ్రామానికి చెందిన డ్రైవరు కత్తుల జగన్ తండ్రి అనిరుద్ ,27 సం,తెలిసినది అట్టి ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ డ్రైవర్ కత్తుల జగన్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు

# సీఎం సహాయ నిధి పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతోంది :ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**- భూపాలపల్లి, రేగొండ, చిట్యాల మండలాల్లో 100 మందికి రూ.30.94 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**





**తొలిఅక్షరం/భూపాలపల్లి (నవంబర్14):** సీఎం సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నదని, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు ఈ నిధి అండగా మారిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు (జీఎస్సార్) అన్నారు.గురువారం ఆయన భూపాలపల్లి, రేగొండ, చిట్యాల మండలాల్లో పర్యటించి లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. భూపాలపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భూపాలపల్లి మండలానికి చెందిన లబ్ధిదారులు, రేగొండ రైతు వేదిక వద్ద రేగొండ మరియు కొత్తపల్లి మండలాల వారికి,చిట్యాల రైతు వేదిక వద్ద చిట్యాల మరియు టేకుమట్ల మండలాల ప్రజలకు చెక్కులను పంపిణీ చేశారు.మొత్తం 100 మంది లబ్ధిదారులకు రూ.30,94,000 విలువైన చెక్కులుఅందజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ– "సీఎం రిలీఫ్ ఫండ్ పేద, మధ్యతరగతి ప్రజలకు జీవనాధారంగా మారింది. వైద్య చికిత్స ఖరీదైన ఈ రోజుల్లో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఈ ఫండ్ ఆశాకిరణంగా నిలుస్తోంది. ప్రభుత్వం ప్రతి కుటుంబం పట్ల మానవతా దృష్టితో ముందుకు సాగుతోంది. ఈ నిధిని అవసరమైనవారు సమయానుసారం సద్వినియోగం చేసుకోవాలి" అని ఆయన అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బీసీ సేనపై దుష్ప్రచారం మానుకోవాలి

**● బీసీ సేనకు రాజకీయ రంగు పూయొద్దు ● బీసీ ఐక్యతను చూసి కొందరు చిచ్చుపెట్టే ప్రయత్నం ● బీసీ సేన అభ్యున్నతే లక్ష్యం వదంతులకు చోటు లేదు ● బీసీ సేన జాతీయ ప్రెసిడెంట్ బర్కా కృష్ణ వెల్లడి**





**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 12:** షాద్‌నగర్ పట్టణ కేంద్రంలో బీసీ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సంస్థ జాతీయ అధ్యక్షుడు బర్కా కృష్ణ మాట్లాడుతూ..., ఇటీవల బీసీ సేనపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తక్షణమే నిలిపివేయాలని తీవ్రంగా హెచ్చరించారు.ఎమ్మెల్యే పై చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన అన్నారు. బీసీ సేన ఐక్యత, చైతన్యం చూసి కొందరు కావాలనే వదంతులను సృష్టిస్తున్నారని విమర్శించారు.ఎవరు ఎంత చిత్తశుద్ధితో పని చేస్తున్నారు అనేది ప్రజలందరికీ తెలుసు. బీసీ సేన బలాన్ని చూసి అన్ని రాజకీయ పార్టీలు ఇప్పుడు బీసీ జపం మొదలుపెట్టాయి. జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి జయ శ్రీకాంత్ వ్యాఖ్యల అర్థాన్ని వక్రీకరించి ప్రచారం చేస్తున్నారని బర్కా కృష్ణ స్పష్టం చేశారు.బీసీ సేనను బలహీనపరచాలనే ప్రయత్నాలు విఫలమవుతాయని హెచ్చరిస్తూ...మా ఆత్మగౌరవాన్ని దెబ్బతీయాలంటే క్షమించబోము. బీసీ సేన ఎవరి పార్టీకి వశం కాదు. ఇది బీసీ ప్రజా హక్కుల కోసం పోరాడే వేదిక అని తేల్చిచెప్పారు.బీసీ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సదర్ శ్రీను మాట్లాడుతూ... షాద్‌నగర్ నియోజకవర్గంలో విస్తృత స్థాయిలో బీసీ సేన విస్తరణ కార్యక్రమాలు ప్రారంభమవుతున్నాయని తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు బీసీ సేనను దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సంఘం సిద్ధాంతాలు, నియమ నిబంధనలను గౌరవించే వారికే స్థానం ఉంటుంది. చిల్లర వేషాలు మానుకోవాలి, లేకపోతే దూరంగా ఉండాలని సభ్యులకు హితవు పలికారు.బీసీ సేన ప్రధాన అజెండా బీసీ సమాజ అభ్యున్నతి. విద్య, వైద్యం, ఆర్థికాభివృద్ధి, ఉపాధి, రాజకీయ అవకాశాలు కల్పించడం మా లక్ష్యం. ఆ లక్ష్యాన్ని దారి తప్పించే ప్రయత్నాలు చేయకండని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో క్షేత్రస్థాయి కమిటీ నిర్ణయం మేరకు బీసీ సేన నాయకులు కత్తి చంద్రశేఖరప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి జివ్వ సుధాకర్, మేకల వెంకటేష్, ఫరూక్‌నగర్ మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి రాజును సస్పెండ్ చేశారు. సంఘం నియమాలను ఉల్లంఘించిన సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.ఇప్పటి నుండి బీసీ సేనకు ఇలాంటి సంబంధం లేదని కోర్ కమిటీ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి నుండి సంఘం నిబంధనలు అతిక్రమిస్తే క్రమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 13:** పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పురపాలక సంఘ కమిషనర్ రాజేశ్వర్ తెలిపారు. గురువారం పురపాలక సంఘం పరిధిలోని 24 వ వార్డు పరిధిలో ఆదర్శ నగర్ కాలనీ, ఇందిరా నగర్ కాలనీ తీగల సత్యనారాయణ కాలనీ, లెనిన్ నగర్, ఎర్ర బోడు, యాదవనగర్ లో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన వైకుంఠధామాన్ని శానిటేషన్ పనులను మురికి నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న గారు వార్డు పరిధిలోని అనేక సమస్యలను మున్సిపల్ కమీషనర్ కు ప్రత్యక్షంగా చూపించి సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు. సందర్శించిన వారిలో కాలనీ వాసులు గుర్రాల శ్రీను, మార్నేని కిరణ్ కుమార్, పిట్టల వేణు, గుర్రాల మల్లారెడ్డి, ఆర్టీసీ వెంకన్న, మురళి, యాదగిరి, సి హెచ్ సత్యనారాయణ , తుడుం నాగరాజు, పంజా కుమార్, కందుకూరి రామచంద్రు, కిషోర్ రెడ్డి, చైన్ రాజుసి దుంప రవి, మున్సిపాలిటీ అధికారులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి మండల నూతన తహసీల్దార్గా బాధ్యతలు చేపట్టిన జలకుమారి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 13:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల నూతన తహశీల్దార్గా పదవీ బాధ్యతలు చేపట్టిన జలకుమారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్,తుర్కపల్లి మండల కేంద్రం మాజీ సర్పంచ్ సోమల్ల వెంకటేష్,మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కోట సురేష్, నాయకులు బండారి శ్రీను,తలారి అశోక్,నల్ల రాజు,జేరిపోతుల కరుణాకర్,మహేష్,యాదగిరి, తదితరులు ఉన్నారు.

# రాత్రివేళ ప్రయాణికులకు ప్రాణాలతో చెలగాటం

**రోడ్డుకు ఇరువైపులా నిలిచి ఉన్న ఇసుక లారీలు**

**లైటింగ్‌తో ద్విచక్ర వాహనాలకు తప్పని ప్రమాదాలు**





**తొలి అక్షరం/ములుగు నవంబర్ 13 :** ములుగు జిల్లా మంగపేట మండలంలో మూడు ఇసుక ర్యాంపులకు ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చారు దీనితో కాంట్రాక్టర్స్ ఇసుక లారీలకు నిలపడానికి స్థలం లేక పోవడంతో చించుపల్లి వాడగూడెం మల్లూరు ఇసుక ర్యాంపుల నుంచి వచ్చిన లారీలు రోడ్డుకి ఇరువైపులా నిలిచి ఉండడంతో ఏటూరు నాగారం నుంచి భద్రాచలం వెళ్లే ప్రైవేట్ వాహనాలు బస్సులు ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురి కావాల్సిన పరిస్థితి కనబడుతుంది గురువారం సాయంత్రం కమలాపురం అంబేద్కర్ సెంటర్లో గుర్తుతెలియని ఇసుక లారీ ఢీకొని కమలాపురం గ్రామానికి చెందిన వ్యక్తి మృతి చెందాడు దీనిపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు ఇప్పటికైనా పోలీసు అధికారులు పట్టించుకోని రోడ్డుపై వాహనాలు నిల్వకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 13:** కేతపల్లి మండలం కొంద కింది గూడెం గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దొంత ఉపేందర్ కవిత వివాహ మహోత్సవ కార్యక్రమం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో దోర్నాల విజయ్ రెడ్డి కిందికొంద గూడెం మాజీ సర్పంచ్ దోర్నాల సాయి రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు లగిశెట్టి శేఖర్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట్ల జానకి రాములు పాల్వాయి పల్లి దొంత పేందర్ సతీష్ పాల్వాయి సైదులు నర్సింగ్ రమేష్ దొంత సురేష్ పాల్వాయి అశోక్ అల్లి సత్యనారాయణ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర స్థాయి అథెటిక్స్ పోటీలకు డేవిడ్ రాజ్ ఎంపిక



**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 13:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుజ్జ, నారాయణపూర్, యాదాద్రి అండర్ 14 అథ్లెటిక్స్ 100 మీటర్లు లాంగ్ జంప్లి విభాగంలో రాష్ట్రస్థాయి కి గంగాదేవి డేవిడ్ రాజ్ ఎంపిక కావడం జరిగింది ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. అశోక్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయిలో పాల్గొని జాతీయ స్థాయికి ఎంపీక కావాలని విద్యార్థిని అభినందించారు. ఈ గెలుపులో డేవిడ్ రాజు ను అనునిత్యం ప్రోత్సహించిన మా పాఠశాల టి ఈ టి ఎస్ .శీనయ్య కు శుభాకాంక్షలు తెలియచేశారు. అదేవిధంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కమ్మంపాటి సుమలత మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు చాలా అవసరమని కొనియాడారు అదే విధంగా పాఠశాల ఉపాధ్యాయులు ఫీల్డ్ అసిస్టెంట్ గంట నరసింహ విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపినారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



**తొలిఅక్షరం/గణపురం(నవంబర్ 14):** పరకాల /గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంతల జైపాల్ రెడ్డి-వనమాల గార్ల కుమారుడు రాజశేఖర్ రెడ్డి మరియు సహన్య రెడ్డి వివాహం గురువారం పరకాల జీఎంఆర్ గార్డెన్‌లో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం ఆనందంగా, అభివృద్ధిగా సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వేదికపై వధూవరులను ఆశీర్వదిస్తూ గండ్ర వెంకటరమణారెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్థులు, బంధువులు పాల్గొన్నారు.

## హసన్‌పర్తి నూతన తహసిల్దార్‌గా పి. కిరణ్ కుమార్



**తొలి అక్షరం/హన్మకొండ,నవంబర్ 13:** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం తహసిల్దార్ కార్యాలయం లో బుధవారం నూతన తహసిల్దార్ గా పి. కిరణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గురువారం మండల యం జె ఎఫ్ కమిటీ రాజారావు భిక్షపతి, సందేల రాజు, రామంచ మధుకర్, కోడెపాక శ్రీకాంత్, తదితరులు కలిసి శాలువాతో సన్మానించి సత్కరించారు.

# ప్రభుత్వ అధికారులు క్షేత్ర స్థాయిలో గ్రామాల్లో పర్యటించి సమస్యలు పరిష్కరించాలి



### ప్రభుత్వాల అసమర్థ విధానాలతో అనేక ఇబ్బందులు పడుతున్న గ్రామీణ పేదలు

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య

### సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటి గ్రామీణ సర్వే



**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 13:** పాలకుల అసమర్థ విధానాలతో గ్రామీణ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వాటి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం క్షేత్రస్థాయి పరిశీలన చేసి పరిష్కారం చూపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లల పెంటయ్య,సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం తెలిపారు. సిపిఎం జిల్లా కమిటీ పిలుపులో భాగంగా మండలంలో కొమ్మాయిగూడెం, మునిపంపుల, దుబ్బాక,బొగారం గ్రామాల్లో వేరువేరుగా ఇంటింటి కుటుంబ గ్రామీణ సర్వే నిర్వహించి ప్రజలను నేరుగా కలిసి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. మూడు రోజులపాటు జరిగే ఈ గ్రామీణ కుటుంబ సర్వేను ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో అత్యధికంగా వ్యవసాయ ఆధారిత రైతు,కూలీ కుటుంబాలు ఉన్నవని అప్పులు చేసి ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు చివరికి ఎలాంటి లాభం లేక అప్పుల పాలవుతూ అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. సాంకేతికత, నూతన యంత్రాలు వాడినా పెట్టుబడి పోను చేతికి చిల్లర కూడా మిగడం లేదని వాపోతున్నారని నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి కనీసం ఇల్లు గడవడం లేదని చేసే కూలీ పనికి వచ్చిన డబ్బులతో సంసారం గడవక ప్రైవేటు ఫైనాన్స్ లు తీసుకొస్తే వారు వేధింపులకు గురి చేస్తున్నారని వాపోతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు లేక నాణ్యమైన విద్య అంధక పోటీ ప్రపంచంలో ప్రైవేటు బడుల్లో చేర్పిస్తూ ఫీజులు కట్టలేక పోతున్నారని వచ్చే ఆదాయం పూర్తిగా చదువులకు దీర్ఘకాలిక రోగాలకు ఖర్చవుతుందని గత ఐదు సంవత్సరాల నుండి నూతనంగా పెన్షన్లు రాక అనేకమంది వేచి చూస్తున్నారని, ప్రభుత్వాలు తాత్కాలిక ఉచిత పథకాలు, ప్రలోభాలకు గురి చేస్తూ ఊకదంపుడు ఉపన్యాసాలతో కాలమెల్ల తీస్తున్నాయి తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న దైనందిత సమస్యలను పరిష్కారం చేయడంలో ప్రభుత్వ అధికారులు, యంత్రాంగం చొరవ చూపడం లేదనిఅన్నారు. నేరుగా ప్రజలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకుంటే ఈ సమస్య స్పష్టం అవుతుందని అన్నారు. వెంటనే ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయి పర్యటన చేసి సమస్యలు పరిష్కరించాలని వచ్చిన సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అనంతరం పోరాట కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని సమస్యల రూపం మాపడం కోసం ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్ బల్గూరి అంజయ్య మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్,జంపాల అండాలు, కందుల హనుమతు,మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు, భావండ్లపల్లి బాలరాజు, వేముల సైదులు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటపాక శివకుమార్ శాఖా కార్యదర్శులు తాళ్లపల్లి జితేందర్, శానగొండ వెంకటేశ్వర్లు, గుండాల ప్రసాద్,కూనూరు మల్లేశం, నాయకులు తొలుపులూరి చంద్రశేఖర్, గుండాల నరేష్, ఎర్ర కాటమయ్య, బూడిద బిక్షం, కుక్కడపు స్వామి, శానాగొండ రామచంద్రం,గట్టు గోపయ్య, గుండాల అనిల్ కుమార్, గాదె రాజకుమార్, అంతటి సత్తయ్య, కూనూరు జంగయ్య,గుణగంటి మల్లేశం, తుర్కపల్లి నరేష్, బాణాల నవీన్ రెడ్డి,జల్లెల మల్లేశం,సాయి,సందీప్,వీరేష్ పాల్గొన్నారు.

# సమాజాన్ని చైతన్యపరచే పద్యాలు స్ఫూర్తి దాయకం

### సామాజిక స్పృహ కలిగించే పద్యాలకు విశేష ప్రశంసలు

### తూర్పాటి వెంకటేష్ ఆధ్వర్యంలో రచయితకు ఆంజనేయులుకు ఘనసత్కారం

### దేవి గ్రాండ్‌లో బండారి శతకం పుస్తక రచయిత అభినంద సభ

### రచయిత సదుల ఆంజనేయులు సందేశాలు ఆదర్శనీయం

### సమాజాన్ని మేల్కొల్పేలా పద్యాలు ఉన్నాయని కితాబ్



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 13:** నేటి సమాజంలో సాహిత్యం కేవలం వినోదానికి పరిమితం కాకుండా, ఆలోచనలకు దారితీసే సాధనమై మారుతోంది. అక్షరాలతో ప్రజల్లో చైతన్యం నింపగలగడం రచయితకు లభించే గొప్ప గౌరవమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. గురువారం పట్టణ కేంద్రంలోని దేవి గ్రాండ్ హోటల్లో తూర్పాటి వెంకటేష్ ఆధ్వర్యంలో రచయిత సదుల ఆంజనేయులు రచించిన "బండారి శతకం" రచయితకు అభినంద సభలో పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బండారి రమేష్ హాజరై మాట్లాడారు. సదుల ఆంజనేయులు రచనల్లో సామాజిక స్పృహ, మానవ విలువలు, నైతికతల సమ్మేళనం కళ్లకు కట్టినట్టుగా బండారి పుస్తకం లో అద్భుతంగా పొందుపరిచారు. ఆయన రచనలు కేవలం పదబంధాల సమాహారం కాకుండా, జీవన సత్యాలను ప్రతిబింబించే అక్షర చిత్రాలగా నిలుసు ఉన్నాయని కొనియాడారు. ఈ సందర్భంగా తూర్పాటి వెంకటేష్ మాట్లాడుతూ... ఈ "బండారి శతకం"లోని ప్రతి పద్యం సమాజానికి ఒక సందేశం అందిస్తోందని, సదుల ఆంజనేయులు తన ఆలోచనలను ప్రజల హృదయాల వరకు తీసుకెళ్లే కవిగా నిలుస్తారని అన్నారు. ఈ పుస్తకం కొత్త తరం యువతకు దారి చూపే అక్షర దీపమని ప్రశంసించారు. రచయిత సదుల ఆంజనేయులు మాట్లాడుతూ...సమాజంలో మార్పు రావాలంటే మనలో ఆత్మపరిశీలన మొదలుకావాలి. మన ఆలోచనల్లో సానుకూలత ఉంటేనే సమాజం ముందుకు సాగుతుంది. నా రచనల ఉద్దేశం అదే ఆలోచింపజేయడం, మేల్కొలిపించడమని తెలిపారు. విశ్లేషణాత్మక కథనాలు , ప్రతి వ్యక్తి హృదయాన్ని తాకుతుందని ఆశ భవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వానరాశి యాదయ్య, కళ్లెం ఊశయ్య , కళ్లెం మల్లేష్, వాన రాశి స్వామి,వానరసి జగన్,వానరసి నర్సింలు, మోటం మల్లేష్, సదుల రామస్వామి, సదుల యాదయ్య, తూర్పాటి దశరథ్, సదుల పెంటయ్య, సదుల నందు, సదుల ముత్యాలు, మోటం కుమార్, సాహిత్య కళాకారుడు వడ్డే రామేష్ చారి, లాస్కర్ నాయక్ ,విద్యావేత్తలు, సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆసియాలోనే రెండో అతిపెద్ద క్రైస్తవ ప్రార్థన మందిరం.. మెదక్ చర్చి



### ఈ చర్చి నిర్మాణ సమయంలోనే మెదక్‌కు "మెతుకు సీమ" అనే పేరు

### మెదక్ చర్చిని సందర్శించిన షాద్ నగర్ "జర్నలిస్ట్ కెపి" మిత్రబృందం

**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 13:** తెలంగాణలో ప్రముఖ పర్యాటక ప్రదేశం.. ఆసియాలోనే రెండో అతిపెద్ద క్రైస్తవ ప్రార్థన మందిరం.. మెదక్ చర్చికి గత ఏడాదితో 100 ఏళ్లు పూర్తి చేసుకుంది. శత వసంతాలు పూర్తి చేస్తున్న మెదక్ చర్చినీ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ జర్నలిస్ట్ కేపీ మిత్రబృందం జర్నలిస్టు రాఘవేందర్ గౌడ్, మిత్రులు పాటిగడ్డ రాజశేఖర్ రెడ్డి, బ్రిలియంట్ ప్రభాకర్ రెడ్డి, కొత్తపేట ఉస్మాన్ తదితర మిత్ర బృందం గురువారం వందేళ్ల చరిత్ర ఉన్న మెదక్ కేథడ్రల్ చర్చినీ సందర్శించారు. ఈ చర్చి నిర్మాణం ఓ అద్భుతం అని కేపీ మిత్ర బృందం పేర్కొన్నారు. వందేళ్లు పూర్తి చేసుకునీ 101 ఏళ్లు గడుస్తున్న సందర్భంగా చర్చిని సందర్శించుకున్న సందర్భంగా దీనికి సంబంధించిన ముఖ్య విషయాలు కొన్ని సేకరించాము.. ఈ అద్భుత కట్టడం గురించి కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలు హాలో షాద్ నగర్ కేపీ ద్వారా తెలుసుకుందామా.. **175 అడుగుల ఎత్తు..100 అడుగుల వెడల్పుతో కనిపించే ఈ చర్చి నిర్మాణం వెనుక..** భారతీయ నిపుణులతో పాటు, విదేశీ నిపుణుల కళ కూడా దాగుంది. రెండంతస్తుల్లో నిర్మించిన ఈ కట్టడం, శిఖరం.. వందేళ్లు పూర్తైనా ఏమాత్రం చెక్కు చెదరకుండా ఉందంటే ఈ నిర్మాణం ఎంత పటిష్ఠంగా నిర్మించారో అర్థం చేసుకోవచ్చు. నిర్మాణం పటిష్టంగా ఉండేందుకు ఆనాడు.. భారతీయ పురాతన పద్ధతులను అనుసరించినట్టు చెప్తుంటారు. గోడలు, నిర్మాణమే కాదు.. చర్చిలోపల.. రంగురంగుల గాజు ముక్కలతో ఏర్పాటు చేసిన పెయింటింగ్స్ ఈ చర్చికే హైలైట్. ఏసుక్రీస్తు పుట్టుక, శిలువ వేయడం, ఆరోహణం ఇవన్నీ ఈ పెయింటింగ్స్‌లో కళ్లకు కట్టినట్టు కనిపిస్తుంటాయి. ఇంట్రెస్టింగ్ విషయం ఏంటంటే.. ఇవన్నీ ఒకే గాజుపై వేసినవి కాదండోయ్. ఇంగ్లాండ్‌లో గాజు ముక్కలపై విడివిడిగా పెయింటింగ్ వేసి.. వాటినికి ఇక్కడికి తీసుకొచ్చి అమర్చారు. కాగా.. సూర్య కిరణాలు పడితేనే ఆ పెయింటింగ్స్ కనిపించటం వీటి అసలు ప్రత్యేకత. అంటే ఉదయం 6 గంటల నుంచి మొదలు సాయంత్రం 6 గంటల వరకే.. ఈ పెయింటింగ్స్ కనిపిస్తాయి. 6 గంటల తర్వాత ఫ్లడ్ లైట్స్ వేసి వెతికినా కనిపించవు. దీని వెనుక ఉన్న పరిజ్ఞానం అందరినీ అబ్బురపరుస్తుంది. మరో విశేషం ఏమిటంటే.. ఉత్తరం దిక్కున ఉన్న మూడో కిటికీపై అసలు సూర్య కిరణాలే పడవు. అయినా.. అది ప్రకాశిస్తుంటుంది. ఇక్కడి రాళ్లపై సూర్య కిరణాలు వక్రీభవనం చెంది ఆ కిటికీపై పడటం వల్ల ఇలా జరుగుతోందని నిపుణులు విశ్లేషిస్తుంటారు. చర్చి నిర్మాణంలో వాడిన మార్బుల్స్‌ను ఇంగ్లండ్, ఇటలీ నుంచి తీసుకొచ్చినట్టు చరిత్రకారులు చెప్తుంటారు. చర్చి లోపల రీసౌండ్ రానివిధంగా నిర్మాణంలో జాగ్రత్తలు తీసుకున్నారు. చర్చి మొత్తం నిర్మాణానికి కేవలం రాతి, దంగు సున్నాన్ని మాత్రామే వాడటం ఇంకో ప్రత్యేకత. పిల్లర్లు, భీములు లేకుండా రెండు అంతస్తులతో విశాలమైన ప్రార్థనా మందిరంతో పాటు, పొడవైన శిఖరాన్ని నిర్మించడం అనాటి నిపుణుల నైపుణ్యానికి నిదర్శనం. 200 అడుగుల పొడవుతో సువిశాలమైన చర్చి.. సందర్శకులను ఇట్టే కట్టిపడేస్తుంది. అది 1914 సంవత్సరం. మొదటి ప్రపంచయుద్ధం జరుగుతున్న సమయం. అగ్రరాజ్యాల ఆధిపత్య పోరులో వేలాది మంది యుద్ధానికి సమిధలయ్యారు. ఎన్నో ఇబ్బందులు పడ్డారు. ఇందుకు భారత్ మినహాయింపేమీ కాదు. చేసుకునేందుకు పనిలేక.. తినేందుకు తిండిలేక.. రోజుకు లెక్కబెట్టుకుంటూ బిక్కుబిక్కుమం టూ గడిపారు. అలాంటి భయంకరమైన కరువు పరిస్థితుల్లో చార్లెస్ వాకర్ అనే ఇంగ్లాండ్ దేశస్థుడు కరుణామయుని కోవెల నిర్మాణం తలపెట్టారు. ఇలాగైనా ప్రజలకు కాస్త పని దొరుకుతుందనేది చార్లెస్ ఆలోచన. ఇందుకోసం.. ఆరో నిజాం 1000 ఎకరాల భూమిని కేటాయించారు. 1914లో ప్రారంభమైన చర్చి నిర్మాణం 1924 డిసెంబర్ 25న పూర్తైంది. పదేళ్ల పాటు సుమారు 12 వేల మంది కూలీలు ఈ నిర్మాణంలో పాలుపంచుకుని ఉపాధి పొందారు. ఈ చర్చి నిర్మాణ సమయంలోనే మెదక్‌కు "మెతుకు సీమ" అనే పేరు వచ్చిందని చెప్తుంటారు.



# కార్తీక పౌర్ణమి వేడుకల్లో మన్యంకొండ హనుమద్దాసు నాటకం ఆకట్టుకుంది





తొలి అక్షరం/షాద్ నగర్,నవంబర్ 13: షాద్‌నగర్ రామేశ్వరక్షేత్రం దక్షిణోత్తర రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి శుభ సందర్భంగా బుధవారం రాత్రి భక్తి, ఆధ్యాత్మికతతో నిండిన సాంస్కృతిక వేదిక అలరారింది. తెలంగాణ రాష్ట్ర భాషా సంస్కృతిక శాఖ, హైదరాబాద్ వారి సౌజన్యంతో శ్రీ శ్రీ భార్గవ కళా నాట్య మండలి, హైదరాబాద్ ఆధ్వర్యంలో "మన్యంకొండ హనుమద్దాసు" చారిత్రక పద్య నాటకం ఘనంగా ప్రదర్శించారు.ప్రేక్షకుల కరతాళధ్వనులతో, శివకేశవ బేధము మరిచి గోవిందా గోవిందా అంటూ ఆధ్యాత్మికతలో తేలిపోయిన వీక్షకుల ముందుకు ఈ నాటకం దిగ్విజయంగా ప్రదర్శించబడింది.నాటకానికి దర్శకత్వం వహించిన శ్రీ గుంపుల సుదర్శన్ హనుమద్దాసు పాత్రలో సమర్పణతో మెప్పించగా, గత జన్మలో రామయోగిగా షాద్‌నగర్ కళాకారుడు శ్రీ వడ్ల రమేష్ తన అద్భుతమైన అభినయంతో ఆకట్టుకున్నారు. శ్రీ పురుషోత్తమచారి వెంకటేశ్వరస్వామి పాత్రలో, శ్రీమతి సురభి ప్రియాంక పద్మావతి పాత్రలో, నారాయణస్వామి వెంకయ్యగా, శ్రీమతి సురభి జ్యోతి కృష్ణమాంబ పాత్రలో భావప్రధాన నటనతో ప్రేక్షకుల మన్ననలు పొందారు.బాలనటులుగా చి. మైత్రి చారి, చి. శివ సాయి మనోహర్ చారి అందంగా నటించి ఆకట్టుకోగా, ఆశ్య పాత్రలో టీ. రాము గణేష్ వినోదాన్ని పంచారు.సంగీతం, పద్య కీర్తనలు, వేదిక రూపకల్పన కలసి నాటకాన్ని మరింత ప్రభావవంతంగా తీర్చిదిద్దాయి.

# ఘనంగా పోషణ మహోత్సవం



## ప్రగతి రూరల్ డెవలప్మెంట్ సెంటర్లో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన

తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 13: ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బూర్గుల లోని ప్రగతి రూరల్ డెవలప్మెంట్ సెంటర్లో ప్రగతి పోషణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అన్నారం సెక్టర్ లోని అంగన్వాడి కేంద్రాల పరిధిలోని 40 మంది గర్భిణీలకి శ్రీమంతం, 47 విద్యార్థులకు అక్షరాభ్యాసం, 27 మంది చిన్న పిల్లలకి అన్నప్రాసన కార్యక్రమం మరియు 13 మంది కిషోర బాలికలకు స్నేహ ప్రోగ్రాం నిర్వహించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ప్రగతి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ అలోక్ అగర్వాల్ మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి జరగాలంటే అది తల్లి గర్భం నుండే మొదలు అవుతుంది, కావున గర్భిణీలు మొదటి వెయ్యి రోజులు చాలా జాగ్రత్తగా ఉండి అంగన్వాడి ఏఎన్ఎం డాక్టర్ సలహాలు పాటిస్తూ ముందుకు వెళ్లాలని, పుట్టిన బిడ్డకు తల్లిపాలు రోగనిరోధక శక్తికి చాలా దోహదపడుతుందని తెలియజేశారు, షాద్నగర్ సిడిపిఓ ఉదయ మాట్లాడుతూ బాల్య వివాహాలు అరికట్టి పిల్లల భవిష్యత్తుకు సహకరించాలని భేటీ బచావో బేటి పడావో నినాదాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ప్రత్యేక ఆహ్వానితురాలుగా గతంలో షాద్నగర్ డివిజన్ సిడిపిఓ గా పనిచేసి ప్రస్తుతం స్టేట్ ఆఫీసులో సేవలందిస్తున్న శబన హుస్సేన్ మాట్లాడుతూ ఇంద్రధనస్సులో ఏడు రంగులు ఏ విధంగా అయితే ఉంటాయో వారానికి ఏడు రోజులు ఏ విధంగా ఉంటాయో అన్ని రకాల కూరగాయలు, పండ్లు, పాలు, కోడిగుడ్లు తిని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మనోహర్ సెక్టార్ సూపర్వైజర్లు సంధ్యారాణి, విజయ జయలక్ష్మి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి డాక్టర్ జయప్రకాశ్ ప్రగతి పోషకాహార లోప నిర్మూలన సభ్యులు శంకర్, నవ్య, లావణ్య, సీనియర్ ప్రోగ్రాం మేనేజర్ మురళీకృష్ణ, ప్రగతి, తులసి, శృతి, జగదీష్, కార్తీక్, శ్రీకాంత్, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది











## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల నిజమైన అభివృద్ధి

## నడికూడ మండలంలోని పలు గ్రామాలలో సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేసిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

తొలి అక్షరం/నడికూడ,నవంబర్ 13: నడికూడ మండలంలోని చర్లపల్లి, పులిగిల్ల ,రాయపర్తి, నర్సక్కపల్లి,చౌటుపర్తి, నడికూడ ,ధర్మారం, కంఠాత్మకూర్ గ్రామాలలో 1కోటి43 లక్షలతో చేపట్టిన సి ఆర్ ఆర్ ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీ కాలనీలలో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. వెంకటేశ్వర్లపల్లి గ్రామం నుండి నర్సింగాపూర్ గ్రామం వరకు ఎస్టి ఎస్డిఎఫ్ నిధులతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్ ను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల నిజమైన అభివృద్ధి మహర్దశను చేరుకుంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, ముఖ్యంగా ఎస్సీ కాలనీలలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో దోచుకున్నారని, ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పరకాల డైరీ ని ఏర్పాటు చేయబోతున్నా మన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, సీఎంఆర్ఎఫ్ ,కళ్యాణ లక్ష్మి, తదితర సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందజేస్తున్నామని తెలిపారు.అలాగే వెంకటేశ్వర్ల పల్లి, నార్లాపూర్, రాయపర్తి, చర్లపల్లి, నడి కూడా గ్రామాలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు.

# స్కూలు విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ





తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 13: రంగారెడ్డి జిల్లా వెల్జాల్ ఉన్నత పాఠశాలలో ఉచిత నోట్స్ బుక్స్ పంపిణీ రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా గందె సురేష్ మాట్లాడుతూ గురువులు బోధించిన విద్యను శ్రద్ధగా వింటూ ఉన్నత స్థాయిలో ఉండాలని అన్నారు, అలాగే వెల్జాల్ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ను దర్శించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బుక్స్ కమిటీ చైర్మన్ ఫరూక్నగర్ మండల అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ, మండల మాజీ అధ్యక్షులు అన్మరి మురళి మండల మాజీ అధ్యక్షులు ఎల్కుర్తి జగదీశ్వర్, సామాజిక కార్యకర్త, నీల రవీందర్,కార్యవర్గ సభ్యులు కరుణాకర్, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు వెల్జాల్ గ్రామం మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, కున శ్రీనివాస్, శివ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కమ్మదనం గ్రామంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేసిన బిజెపి సీనియర్ నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి




తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 13: ఫరూఖ్ నగర్ మండలం కమ్మదనం గ్రామంలో పాలమూరు ట్రస్ట్ అధినేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సహకారంతో బిజెపి సీనియర్ నాయకులు సన్ గోముల శ్యామ్ సుందర్ రెడ్డి కమ్మదనం గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణి చేయడం జరిగింది.భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగాలని విద్యార్థులను కోరడం జరిగింది.మంచిగా చదువుకొని, తల్లి తండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలని అన్నారు.ఈ కార్యక్రమం లోబిజెపి నాయకులు ఎన్నం నారాయణ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కృష్ణయ్య, ముకుందర్ రెడ్డిశ్రీనివాస్ రెడ్డి, కృష్ణయ్య, శ్రీనివాస్ రెడ్డి, వెంకటయ్య, లోకేష్ తదితరులు పాల్గొన్నారు..

# బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నర్సంపేటలో మహా ధర్మ పోరాట దీక్ష

## బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్లో ఆమోదించి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలి

## జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసిన నాయకులు





తొలి అక్షరం/నర్సంపేట నవంబర్ 13 : నర్సంపేట పట్టణంలో అమరుల స్థూపం ఎదురుగా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ధర్మ పోరాట దీక్ష బీసీ జేఏసీ చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి బిసి సీనియర్ నాయకులు కుసుమ భద్రయ్య, విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ జగదీశ్వర్ లు ప్రారంభించారు. ఈ దీక్ష కార్యక్రమంలో రాజకీయ నాయకులతో పాటు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు రాజ్యాంగ సవరణ చేసి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలే బాధ్యత వహించి అఖిలపక్షాలను ఢిల్లీకి తీసుకెళ్లి బీసీ బిల్లును ఆమెనింపజేసి బీసీలకు రీజనల్ కల్పించాలని వ్యక్తులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కేంద్ర కేంద్ర ప్రభుత్వం బీసీలకు అనుకూలంగా ఉంటుందో లేక బీసీ ద్రోహులుగా ఉంటుందో కేంద్రం పైనే ఆధారపడి ఉంటుందన్నారు. బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపులో అష్టాంగ ఆందోళనకు బీసీ సమాజం సహచర సామాజిక కులాలు స్పందించి ఉద్యమంలో భాగస్వాములు కావాలన్నారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దీక్షలో అన్ని పార్టీలు బీసీ కుల సంఘాలు బీసీ జేఏసీ నాయకులు బీసీ సంక్షేమ సంఘం నాయకులు విద్యార్థి సంఘాలు కార్మిక సంఘాలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమాన్ని విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ జగదీశ్వర్ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కల్లపెల్లి ప్రణయ్ దీప్ మాదిగ, ప్రముఖ వైద్యులు డాక్టర్ కావటి విజయ్ లు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కృష్ణ, బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు నందగిరి రజనీకాంత్, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు మచ్చిక రాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నర్సంపేట డివిజన్ యూత్ అధ్యక్షులు డ్యాగం శివాజీ, మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, నర్సంపేట పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు కోరబోయిన కుమారస్వామి, ఎం సిపిఐ యు నాయకులు కొత్త కొండ రాజమౌళి, ఎం సి పి ఐ యు రాష్ట్ర మహిళా నాయకురాలు వంగాల రాగ సుధా, బీసీ జేఏసీ నాయకులు కుమారస్వామి, బీసీ జేఏసీ వైస్ చైర్మన్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు సురేష్ యాదవ్, రజక సంఘం అధ్యక్షులు బీసీ జేఏసీ కన్వీనర్ కొల్లూరి లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, కార్యదర్శి కానుగుల కుమార స్వామి యాదవ్, జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధూకర్, మండల అధ్యక్షులు రాజుల పాటి సూరయ్య, కార్యదర్శి దాడి రాజు, చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య, దుగ్గొండి మండల అధ్యక్షుడు పొన్నాల మహిపాల్, బీసీ మహిళా నాయకురాలు బండి విజయ, ముంజ లక్ష్మి, కారుపోతుల శ్రీదేవి, నర్సంపేట పట్టణ నాయకులు మద్దెల శ్యాం కుమార్ యాదవ్, మారపాక రమేష్, మద్దెల కొమురయ్య యాదవ్ లు పాల్గొన్నారు

### విద్యా వ్యవస్థ చచ్చిపోయింది..
# విద్యార్థులారా మేల్కోనండి
## : ఏఐపై ఆర్జీవీ సంచలన ట్వీట్



వివాదాలకు, సంచలన వ్యాఖ్యలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి తనదైన శైలిలో స్పందించారు. కృత్రిమ మేధస్సు (ఏఐ) విప్లవం నేపథ్యంలో ప్రస్తుత విద్యా వ్యవస్థ పూర్తిగా "చనిపోయింది" అంటూ ఆయన చేసిన ఓ ట్వీట్ సోషల్ మీడియాలో ప్రకంపనలు సృష్టిస్తోంది. "విద్యార్థులారా మేల్కోండి.. ఏఐ విప్లవం ముందు విద్య చచ్చిపోయింది" అని ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీశాయి. ప్రస్తుత విద్యా విధానం పూర్తిగా కాలం చెల్లినదని, దానిపై పునరాలోచించాల్సిన సమయం ఆసన్నమైందని వర్మ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. కేవలం జ్ఞాపకశక్తిపై ఆధారపడిన చదువులకు ఇక విలువ ఉండదని స్పష్టం చేశారు. "ఒకే ఒక్క క్లిక్‌తో లక్షల కేసులను విశ్లేషించి ఏఐ చికిత్స సూచించగలిగినప్పుడు, విద్యార్థులు పదేళ్ల పాటు విషయాలను గుర్తుపెట్టుకోవడానికి ఎందుకు సమయం వృధా చేయాలి?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు. భవిష్యత్ తరాల విద్య పుస్తకాల్లోని సమాచారాన్ని బట్టీ పట్టడం కాదని, ఏఐ పరికరాలను సృజనాత్మకంగా ఎలా ఉపయోగించుకోవాలో నేర్చుకోవడంలోనే ఉందని ఆర్జీవీ అభిప్రాయపడ్డారు. విశ్వవిద్యాలయాలు, విద్యా బోర్డులు మారే వరకు ఏఐ వేచి చూడదని, మార్పును అందిపుచ్చుకోలేని వ్యవస్థలను అది చెరిపేస్తుందని ఆయన హెచ్చరించారు. పాఠశాలలు సైతం తమ బోధన పద్ధతులను మార్చుకుని, పరీక్షల్లో ఏఐని ఒక సహాయక సాధనంగా అనుమతించాలని సూచించడం గమనార్హం. "ఏఐ మిమ్మల్ని చంపదు, కేవలం పట్టించుకోదు" అని వ్యాఖ్యానించిన వర్మ, "ఏఐని వాడలేని వారు భవిష్యత్తులో ఏఐ చేతనే వాడబడతారు" అంటూ తీవ్రమైన హెచ్చరిక చేశారు. ప్రస్తుతం ఆర్జీవీ చేసిన ఈ వ్యాఖ్యలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య విస్తృత చర్చకు దారి తీశాయి. సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో విద్యా వ్యవస్థలో ఎలాంటి మార్పులు రావాలనే దానిపై కొత్త ఆలోచనలకు ఈ ట్వీట్ తెరలేపింది.

# పెళ్లికి ఎక్స్‌పైరీ డేట్ ఉండాలి
## : కాజోల్ సంచలన వ్యాఖ్యలు

సీనియర్ బాలీవుడ్ నటి కాజోల్ వివాహ వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు దారితీశాయి. పెళ్లికి కూడా ఓ 'ఎక్స్‌పైరీ డేట్' (గడువు తేదీ), 'రెన్యువల్ ఆప్షన్' (పునరుద్ధరణ అవకాశం) ఉండాలని ఆమె పేర్కొనడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ముఖ్యంగా 26 ఏళ్లుగా వైవాహిక బంధంలో కొనసాగుతున్న ఆమె ఇలాంటి అభిప్రాయం వ్యక్తం చేయడం హాట్ టాపిక్‌గా మారింది. వివరాల్లోకి వెళితే.. ట్వింకిల్ ఖన్నా, కాజోల్ కలిసి నిర్వహిస్తున్న 'టూ మచ్ విత్ కాజోల్ అండ్ ట్వింకిల్' అనే సెలబ్రిటీ టాక్ షో తాజా ఎపిసోడ్‌కు నటులు విక్కీ కౌశల్, కృతి సనన్ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్వింకిల్ ఖన్నా "వివాహానికి గడువు తేదీ, రెన్యువల్ ఆప్షన్ ఉండాలా?" అని ప్రశ్నించారు. దీనికి విక్కీ, కృతి, ట్వింకిల్ 'వద్దు' అని చెబుతూ రెడ్ జోన్‌లో నిలబడగా, కాజోల్ మాత్రం 'అవును' అంటూ గ్రీన్ జోన్‌లోకి వెళ్లి అందరినీ ఆశ్చర్యపరిచారు. వెంటనే ట్వింకిల్ ఖన్నా సరదాగా "అది పెళ్లి.. వాషింగ్ మెషీన్ కాదు కదా!" అని చమత్కరించారు. దీనికి కాజోల్ బదులిస్తూ, "నేను నిజంగానే అలా అనుకుంటున్నాను. మనం సరైన సమయంలో సరైన వ్యక్తినే పెళ్లి చేసుకుంటామని ఎవరు హామీ ఇస్తారు? గడువు ఉంటే ఎక్కువ కాలం బాధపడాల్సిన అవసరం ఉండదు. అలాగే, రెన్యువల్ ఆప్షన్ ఉంటే ఆ బంధానికి కొత్త అర్థం వస్తుంది" అని తన అభిప్రాయాన్ని స్పష్టంగా వివరించారు. అదే షోలో "డబ్బుతో ఆనందాన్ని కొనుగోలు చేయవచ్చా?" అనే మరో ప్రశ్న రాగా... కాజోల్ 'లేదు' అని సమాధానమిచ్చారు. "డబ్బు ఎక్కువగా ఉండటం వల్ల కొన్నిసార్లు నిజమైన సంతోషాన్ని అర్థం చేసుకునే అవకాశం కూడా కోల్పోతాం" అని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమం చివర్లో ట్వింకిల్ సరదాగా "బెస్ట్ ఫ్రెండ్స్ ఒకరి మాజీలతో డేటింగ్ చేయకూడదు" అని కాజోల్‌ను ఆటపట్టించగా, ఆమె నవ్వుతూ "నోరు మూయ్!" అంటూ స్నేహపూర్వకంగా హెచ్చరించారు. వీరి మధ్య జరిగిన ఈ సంభాషణ నెట్టింట వైరల్ అవుతోంది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రసారమవుతున్న ఈ షోకు సల్మాన్ ఖాన్, అక్షయ్ కుమార్, ఆమిర్ ఖాన్, అలియా భట్ వంటి ప్రముఖులు రాబోయే ఎపిసోడ్‌లలో పాల్గొననున్నారు.



# పాసులు ఉన్నవారే రండి..
## 'గ్లోబ్ ట్రాటర్' ఈవెంట్‌కు వారికి నో ఎంట్రీ: రాజమౌళి

ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి, హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో జరగనున్న 'గ్రాండ్ గ్లోబ్ ట్రాటర్' ఈవెంట్‌పై కీలక ప్రకటన చేశారు. ఇది అందరికీ ప్రవేశం ఉండే ఓపెన్ ఈవెంట్ కాదని, కేవలం ఫిజికల్ పాసులు ఉన్నవారు మాత్రమే హాజరుకావాలని ఆయన స్పష్టం చేశారు. ఈవెంట్ భద్రతా ఏర్పాట్లు, నిబంధనలపై గురువారం సోషల్ మీడియా వేదికగా ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు.

ఈవెంట్ విజయవంతం కావాలంటే అభిమానుల సహకారం ఎంతో అవసరమని రాజమౌళి పేర్కొన్నారు. "ఈవెంట్‌కు హాజరయ్యే ప్రతీ ఒక్కరి భద్రతను దృష్టిలో ఉంచుకుని పోలీసులు చాలా కఠినమైన సూచనలు జారీ చేశారు. దయచేసి అందరూ సహకరించాలి. ఇది ఓపెన్ ఈవెంట్ కాదు. కేవలం ఫిజికల్ పాసులు ఉన్నవారు మాత్రమే లోపలికి రావాలి" అని ఆయన స్పష్టం చేశారు.

కొందరు ఆన్‌లైన్‌లో పాసులు విక్రయిస్తున్నారని, ఇది ఓపెన్ ఈవెంట్ అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని తన దృష్టికి వచ్చిందని, అలాంటి వాటిని అస్సలు



నమ్మవద్దని రాజమౌళి తెలిపారు.

ఈవెంట్ వేదిక వద్దకు చేరుకునే మార్గాల గురించి కూడా ఆయన వివరించారు. "మీ పాసులపై క్యూఆర్ కోడ్‌లు ఉంటాయి. వాటిని స్కాన్ చేస్తే, వేర్వేరు ప్రాంతాల నుంచి వేదిక వద్దకు ఎలా చేరుకోవాలో స్పష్టమైన వీడియోల రూపంలో సూచనలు లభిస్తాయి" అని తెలిపారు. దారిపొడవునా సైన్ బోర్డులు కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

ఇటీవల జరిగిన కొన్ని సంఘటనల నేపథ్యంలో పోలీసులు ఈసారి భద్రత విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారని, ఇది మనందరి భద్రత కోసమేనని రాజమౌళి అన్నారు. భద్రతా కారణాల దృష్ట్యా 18 ఏళ్లలోపు పిల్లలకు, వృద్ధులకు ఈవెంట్‌కు అనుమతి లేదని పోలీసులు స్పష్టం చేశారని, కాబట్టి వారు ఇళ్ల వద్ద నుంచే కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఎల్లుండి జరగనున్న ఈ 'గ్రాండ్ గ్లోబ్ ట్రాటర్' ఈవెంట్ ఒక అద్భుతమైన దృశ్యకావ్యంగా నిలవనుందని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. దాదాపు 50,000 మందికి పైగా అభిమానులు ఒకేచోట హాజరుకానుండటంతో భారత సినీ చరిత్రలోనే ఇది అతిపెద్ద లైవ్ ఫ్యాన్ ఈవెంట్‌లలో ఒకటిగా నిలవనుంది. ప్రపంచంలోనే అతిపెద్ద స్టేజ్, స్క్రీన్ (100 అడుగుల ఎత్తు, 130 అడుగుల వెడల్పు) ఈ కార్యక్రమం కోసం ఏర్పాటు చేస్తుండటం విశేషం.

# 'సంతాన ప్రాప్తిరస్తు'
## హిట్ ఖాయం అంటున్న మేకర్స్




ఈ మధ్యకాలంలో టాలీవుడ్‌లో చిన్న సినిమాల హవా నడుస్తోంది. 'కోర్ట్', 'లిటిల్ హార్ట్స్' వంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలు సాధించాయి. గత వారం విడుదలైన 'ది గ్రేట్ ప్రీ-వెడ్డింగ్ షో' కూడా సానుకూల స్పందన తెచ్చుకుంది. ఇదే కోవలో, ఈ వారం ప్రేక్షకుల ముందుకు రాబోతున్న 'సంతాన ప్రాప్తిరస్తు' కూడా ఆ జాబితాలో చేరేలా కనిపిస్తోంది. ఇప్పటికే రిలీజైన ట్రైలర్ ఆడియన్స్ లో మంచి హైప్ తెచ్చుకుంది. మేల్ ఫెర్టిలిటీ పాయింట్ తో రూపుదిద్దుకున్న ఈ చిత్రం తప్పకుండా ప్రజాదరణ పొందుతుందని చిత్రబృందం ధీమా వ్యక్తం చేస్తోంది.

విక్రాంత్, చాందినీ చౌదరి హీరోహీరోయిన్లుగా నటించిన ఈ చిత్రంలో ఓ ఆసక్తికరమైన కథాంశాన్ని ఎంచుకున్నారు. పిల్లలు కలగడం కోసం ప్రయత్నిస్తున్న ఓ జంట, భర్తకు స్పెర్మ్ కౌంట్ తక్కువగా ఉండటంతో ఎదుర్కొనే సమస్యల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్ వినోదాత్మకంగా ఉంటూ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. విభిన్నమైన పాయింట్‌తో రాబోతున్న ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌పై మంచి అంచనాలే ఉన్నాయి.

సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని మధుర శ్రీధర్ రెడ్డి నిర్మించారు. వెన్నెల కిశోర్, తరుణ్ భాస్కర్, మురళీధర్ గౌడ్ ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ శుక్రవారం (నవంబర్ 14) థియేటర్లలో విడుదల కానుంది.



# దర్శకత్వం చేస్తానంటున్న రానా

నటుడు రానా తన చిరకాల కోరికను తీర్చుకోబోతున్నాడు. చిన్న వయసు నుండే రానా దర్శకత్వం మీద దృష్టి పెట్టాడు. కొన్ని డాక్యుమెంటరీలనూ తీశాడు. దాంతో ఎప్పటికైనా రానా మంచి దర్శకుడు అవుతాడని రామానాయుడు భావించారు. కానీ చిత్రంగా 'లీడర్' మూవీతో రానా హీరో అయిపోయాడు. ఆ తర్వాత నిర్మాతగా మారాడు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ తనకు నచ్చిన పనిని చేస్తూ ముందుకు సాగుతున్నాడు. అలానే రానా తమ్ముడు అభిరామ్ 'అహింస' మూవీతో హీరో అయ్యాడు. తాజాగా దుల్కర్ సల్మాన్ తో కలిసి రానా 'కాంత' సినిమాలో నటించాడు. అంతే కాదు దుల్కర్ తో పాటు దీనిని నిర్మించాడు. ఇందులో రానా నటుడిగా కొన్ని సినిమాలను వదులు కున్నాడు కూడా. ఈ నెల 14న 'కాంత' తెలుగు, తమిళ భాషల్లో విడుదల అవుతోంది. ఈ సందర్భంగా రానా దర్శకుడు కావాలనే తన కోరిక గురించి అభిప్రయాలు పంచుకున్నాడు. వచ్చే నెల 14న తాను దర్శకత్వం వహించే సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియచేస్తానని చెప్పాడు. నటుడిగా, నిర్మాతగా, పంపిణీదారుడిగా సినిమా రంగం గురించి పూర్తి అవగాహన ఉన్న రానా మెగాఫోన్ పడితే చిరకాల కోరికను నెరవేర్చుకున్నవాడు అవుతాడు. రానా దర్శకత్వం వహించే సినిమాను ఓన్ బ్యానర్ లో చేస్తాడా? బయటి నిర్మాణ సంస్థలో చేస్తాడా అనేది తెలియాల్సి ఉంది. అలానే తాను డైరెక్ట్ చేసే సినిమాలో రానా నటిస్తాడా? లేకపోతే కేవలం దర్శకత్వానికే పరిమితం అవుతాడా? అన్నది చూడాలి.

# దేశంలో సగం మంది నన్ను చంపాలని చూశారు

దకేరళ స్టోరీపై ఆదాశర్మ తాజా కామెంట్స్

వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరిస్తుంటారు నటి అదా శర్మ. ఆమె ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ది కేరళ స్టోరీ 2023లో విడుదలైన ఈ సినిమా సినీ, రాజకీయ రంగాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆ చిత్రం విడుదలైనప్పుడు దేశంలో సగం మంది తనను చంపాలని చూశారని అదా శర్మ తాజాగా వెల్లడించారు. రిస్క్ ఉన్న పాత్రలు చేసినప్పుడే కెరీర్‌కు మరింత విలువ పెరుగుతుంది. '1920' సినిమాతో నేను ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాను. నా తొలి చిత్రమే పెద్ద సాహోసోపేతమని నేను భావిస్తాను. 'ది కేరళ స్టోరీ' విడుదలయ్యే వరకూ నాకు మంచి స్క్రిప్ట్ ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూసేదాన్ని. ఆ చిత్రం తర్వాత నా కెరీర్ మారిపోయింది. దాని తర్వాత 'బస్తర్: ది నక్సల్ స్టోరీ' చేశాను. ఈ రెండు చిత్రాలు విడుదలైనప్పుడు బెదిరింపులు ఎదుర్కొన్నాను. దేశంలో సగం మంది నన్ను చంపాలని కోరుకున్నారు. మిగతా సగం మంది నాపై ప్రశంసలు కురిపించారు. వారంతా నన్ను రక్షించారు' అని అదా తెలిపారు. స్క్రిప్ట్ ఎంపిక గురించి అదా మాట్లాడుతూ సవాలుతో కూడినవి మాత్రమే ఇష్టపడతానన్నారు. 'పాత్రలో భావోద్వేగం లేకపోతే నాకు నచ్చదు. యాక్షన్ సన్నివేశాలు ఉండాలి. నేను చేసే పాత్రలో ఎమోషన్ టచ్ ఉండాలి. అది చూసి నా కుటుంబం ఒకింత ఆందోళన చెందాలి. అవన్నీ లేకపోతే ఇక ఆ పాత్ర చేయడం ఎందుకు అని నాకు అనిపిస్తుందని అదా శర్మ చెప్పారు.





# ఫైట్స్ చేస్తున్న మన శంకర వర ప్రసాద్‌గారు

చిరంజీవి టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం మన శంకర వర ప్రసాద్‌గారు 'పండగకు వస్తున్నారు' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ మూవీని అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్నాడు. లేడీ సూపర్ స్టార్ నయనతార ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుంది. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఆసక్తిక వార్త ఒకటి బయటకు వచ్చింది.

ప్రస్తుతం అనిల్ రావిపూడి టీం చిరంజీవిపై వచ్చే ఫైట్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నట్టు సమాచారం. ఈ సీక్వెన్స్ ఫిలింనగర్ గోల్ఫ్ కోర్ట్ వల్ల షురూ కాగా.. మరో రెండు రోజుల పాటు షూటింగ్ కొనసాగనుందట. ఈ షెడ్యూల్‌తో చిరంజీవికి సంబంధించిన టాకీ పార్ట్ పూర్తి కానుందని ఇన్‌సైడ్ టాక్. ఇప్పటికే విడుదల చేసిన మీసాల పిల్ల సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది.